APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా,

మండలాల వారీగా విలేఖర్లుగా పని చేయడానికి

అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

సంపుటి :01 సంచిక : 124 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/ మంగళవారం-12 - మే - 2026

## ఐపీఎల్ లో నేడు ఢిల్లీతో పంజాబ్ ఢీ...



పంజాబ్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఢిల్లీ క్యాపిటల్స్

మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించిన కెప్టెన్ అక్షర్ పటేల్

ఢిల్లీ జట్టులో ఐదు కీలక మార్పులు

పంజాబ్ తరపున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేయనున్న బెన్ డ్వార్షియస్

ఢిల్లి : ఐపీఎల్ లో నేడు పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచింది. ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ కీలక పోరులో ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దీంతో శ్రేయస్ అయ్యర్ నేతృత్వంలోని పంజాబ్ కింగ్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేయనుంది. టాస్ గెలిచిన అనంతరం అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. ఈ సీజన్‌లో తమకు టాస్ గెలవడం మాత్రమే కలిసొస్తోందని సరదాగా వ్యాఖ్యానించాడు. మిగతా..2లో

## తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియామకం



ఆరుగురు సభ్యులను కూడా నియమించిన ప్రభుత్వం

సభ్యుల్లో కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత తదితరులు

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి నియమితులయ్యారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్, ఆరుగులు సభ్యులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. సభ్యులుగా కాసోజు శంకరమ్మ, చిట్యాల శ్వేత, శశికళ యాదవ రెడ్డి, సదాలక్ష్మి, రాధాబాయి, ఉజ్మా షకీరాలను నియమించారు. వీరి పదవీకాలం ఐదేళ్ల పాటు ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ రాష్ట్రంలోని మహిళల హక్కులను పరిరక్షించడానికి, వారిపై జరుగుతున్నమిగతా..2లో

## అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్



2

★ పామిడిలో ఒక వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరుకానున్న జగన్

★ అనంతరం తాడేపల్లికి బయల్దేరనున్న వైసీపీ అధినేత

★ జగన్ రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్న వైసీపీ శ్రేణులు

## 2027 గోదావరి పుష్కరాలలోపు

# పోలవరం పూర్తికి సహకరించాలి

- దిల్లీలో సీఎం చంద్రబాబు పర్యటన
- పోలవరం ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలని పాటిల్‌కు వినతి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ భేటీ




అమరావతి : 2027 గోదావరి పుష్కరాలలోపు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును పూర్తి చేసేందుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. దిల్లీలో పర్యటిస్తున్న చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులతో వరుస భేటీలు అయ్యారు. తొలుత పార్టీ ఎంపీలతో సమావేశమై, దిల్లీలో వివిధ శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకారం అందించాలి: తొలి దశలో 41.15 మీటర్ల మేర నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలను పూర్తి చేయాలని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను చంద్రబాబు కోరారు. ఇప్పటికే తాను స్వయంగా 5 సార్లు ప్రాజెక్టును సందర్శించి పనుల పురోగతిని సమీక్షించినట్టు వివరించారు. మిగతా..2లో

## ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం



2 లో

➤ పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేసినట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు.

➤ ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని తెలిపారు.

న్యూఢిల్లీ, మే 11: పోలవరం ప్రాజెక్ట్ 2027 జూన్ నాటికి పూర్తవుతుందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

★ చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం

★ సోమ్ నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో మోదీ- స్మారక నాణెం విడుదల



ఢిల్లి : ప్రపంచంలోని ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించామని గుర్తు చేశారు. గుజరాత్ లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సోమ్ నాథ్ మహాదేవ్ ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. వేదికపై నుంచి 75 ఏళ్ల పునర్నిర్మాణానికి గుర్తుగా ప్రత్యేక పోస్టల్ స్టాంపుతో పాటు 75 రూపాయల స్మారక నాణేన్ని ప్రధాని విడుదల చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం ప్రధాని సద్భావన మైదానంలో మిగతా..2లో

## బంగాల్ ఓట్ల తొలగింపు అంశంపై మమతా బెనర్జీకి సుప్రీంకోర్టు వెసులుబాటు



2

- బంగాల్ లో గెలుపొందిన వారికి వచ్చిన మెజారిటీ కంటే తొలగించిన ఓట్లే ఎక్కువ
- 31 స్థానాల్లో ఇలానే జరిగిందని మమత బెనర్జీ ఆరోపణ
- కొత్త పిటిషన్లు వేసుకోవడానికి అనుమతించిన సుప్రీంకోర్టు

## ఎంకే స్టాలిన్ తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

❖ వైకో, అన్బుమణి, సీమన్ లను మర్యాదపూర్వకంగా కలిసిన విజయ్

❖ మంగళవారం వీసీకే నేత తరుమావళవన్ ను కూడా కలవనున్నట్లు సమాచారం!



ఢిల్లి : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ , డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ ను ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత ఆయన వివిధ పార్టీల నేతలతోనూ మర్యాదపూర్వంగా కలిసి, వారితో మాట్లాడారు. తమిళనాడు 17వ అసెంబ్లీ తొలి సమావేశాలు ఈ రోజు అంటే మే 11న ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు ఈ రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ మొదటి రోజు సమావేశాలు ముగిసిన తర్వాత, సీఎం విజయ్ , మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ ఇంటికి వెళ్లారు. ఆయనకు డీఎంకే శాసనసభ కమిటీ అధ్యక్షుడు ఉదయని ధి స్టాలిన్ స్వాగతం పలికారు. స్టాలిన్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం విజయ్ , స్టాలిన్ కు శాలువా కప్పి సత్కరించారు. వారితో కొద్దిసేపు మాట్లాడిన తర్వాత సీఎం విజయ్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ భేటీపై స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు విజయ్ , మిగతా..2లో

## తమతో కలిసి రావాలన్న మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన



2

★ తమతో కలిసి రావాలని రేవంత్ కు చెప్పిన మోదీ

★ కేంద్రంతో కలిసి పనిచేసేందుకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి

★ ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరమని వ్యాఖ్య

హైదరాబాద్: రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలను పక్కన పెట్టి కేంద్రంతో కలిసి పనిచేసేందుకు తాము సిద్ధమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'గుజరాత్ కు ఇచ్చినంత తెలంగాణకు కూడా ఇస్తాం. మాతో కలిసిరండి' అని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును స్వాగతిస్తూ, పార్టీల ఐడియాలజీలు వేరైనా ప్రజల సంక్షేమం కోసం 'గివ్ అండ్ టేక్' (ఇచ్చిపుచ్చుకునే)

## వారికి ప్రభుత్వం గుడ్‌న్యూస్..

# భారీగా నియామకాలు

▸▸ తెలంగాణ ప్రభుత్వం ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా భారీ స్థాయిలో నర్సింగ్ నియామకాలు చేపట్టింది.

▸▸ రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు మంగళవారం తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలను అందజేయనున్నారు.



హైదరాబాద్, మే11 : తెలంగాణ ప్రభుత్వం ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా భారీ స్థాయిలో నర్సింగ్ నియామకాలు చేపట్టింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు రేపు (మంగళవారం) తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలను అందజేయనున్నారు.

### ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ కార్యక్రమం

ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో రేపు సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీసంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### ఆరోగ్యశాఖలో 1919 పోస్టుల భర్తీ..

రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. వీరితో పాటు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామక ప్రక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ మిగతా..2లో

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు.. తెలంగాణకు ఏం ఇచ్చారు?



2లో

- జనగణన ఫారంమ్‌లలో లోపాలు ఉన్నాయన్న పొన్నం
- బీసీలను విస్మరించారని విమర్శ
- గత 12 ఏళ్లలో తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమని సవాల్

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన, హౌస్ హోల్డ్ సర్వే ఫారమ్‌లలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సర్వే ఫారమ్‌లో కేవలం ఎస్సీ, ఎస్టీ అనే ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, మెజారిటీ జనాభా కలిగిన బీసీల ప్రస్తావనే లేకపోవడం వారిని విస్మరించడమేనని మండిపడ్డారు.

మొదటి పేజీ తరువాయి

## అనంతపురం జిల్లాకు వెళ్లనున్న జగన్

అమరావతి : వైసీపీ అధినేత జగన్ రేపు అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. యూరప్ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన తర్వాత ఆయన చేపడుతున్న మొదటి జిల్లా పర్యటన ఇదే కావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. రేపు మధ్యాహ్నం ఆయన అనంతపురం జిల్లాలోని పామిడికి చేరుకుంటారు. ఎమ్మెల్సీ మధుసూదన్ కుమారుడు చైతన్య మిత్ర, వైసీపీ నేత పామిడి వీరా కుమార్తె, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్‌పర్సన్ లిఖితల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆయన హాజరుకానున్నారు. గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడిలో నిర్వహించనున్న ఈ వేడుకలో పాల్గొని, నూతన వధూవరులను జగన్ ఆశీర్వదించనున్నారు. జగన్ రాకను పురస్కరించుకుని పామిడిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పార్టీ కీలక నేతలందరూ ఈ వేడుకకు తరలివచ్చే అవకాశం ఉంది. భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన తాడేపల్లికి బయల్దేరుతారు.

## ఎంకే స్టాలిన్ తో తమిళనాడు సీఎం విజయ్ భేటీ

నన్ను కలిసి, నాకు గ్రీట్ చేశారు. నేను కూడా వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాను. సలహాలు ఇచ్చాను" అని పేర్కొన్నారు.

### అన్ని పార్టీల నేతలను కలుస్తున్న విజయ్!

ఆ తర్వాత విజయ్ , ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకోను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటులో తనకు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తర్వాత చెన్నైలో నీలన్ కరైలో ఉన్న నామ్ తమిళర్ కచ్చి (ఎన్ టీపీ) ప్రధాన సమన్వయకర్త సీమన్ నివాసానికి విజయ్ వెళ్లారు. ఆయనను సాదరంగా ఆహ్వానించిన సీమన్ శాలువ కప్పి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీఎంకే నేత అన్బుమణి రామదాస్ ఇంటికి విజయ్ స్వయంగా వెళ్లి కలిశారు. అన్బుమణి భార్య, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఫొటో దిగారు. ఇక మంగళవారం ఆయన వీసీకే నేత తరుమావళవన్ ను కూడా కలవనున్నట్లు తెలుస్తోంది.

### చరిత్ర సృష్టించిన విజయ్

మే 4న విడుదలైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాలు గెలుచుకొని అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు, వీసీకే, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పలు పార్టీల శాసన సభ్యుల మద్దతు ఇవ్వడంతో ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు గవర్నర్ ఆర్లేకర్ ఆహ్వానించారు. దీనితో టీవీకే నేత విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం చెన్నైలోని నెహ్రూ ఇండిరో స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతోపాటు 9 మంది మంత్రులు కూడా ప్రమాణస్వీకారం చేసినవారిలో ఉన్నారు. కాగా, 17వ శాసనసభ తొలి సమావేశాలు ఈ రోజు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యాయి. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, మంగళవారం (మే 12) స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుంది. మే 13న ముఖ్యమంత్రి విజయ్ శాసన సభలో తన ప్రభుత్వ మెజారిటీని నిరూపించుకోవాల్సి ఉంటుంది.

## ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్నారు..
## తెలంగాణకు ఏం ఇచ్చారు?

బీసీల అభివృద్ధికి కులగణన అత్యవసరమని, కేంద్రం ఈ విషయంలో వివక్ష చూపుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షపై స్పందించాలని రాష్ట్ర బీజేపీ నేతలకు మంత్రి సవాల్ విసిరారు. గత 12 ఏళ్లలో కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చిన నిధులపై సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద లేదా మరెక్కడైనా సరే బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. ఏపీకి అడిగినన్ని నిధులు ఇస్తున్న కేంద్రం, తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ, "రాష్ట్రానికి ఏం ప్రాజెక్టులు ఇస్తారో చెప్పకుండా, బంగారం కొనొద్దు అని సలహాలు ఇవ్వడానికే మోదీ వచ్చారా?" అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అనేకసార్లు కేంద్ర మంత్రులను కలిసి విన్నవించినా నిధుల విడుదలపై స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాముడిని తాము కూడా పూజిస్తామని, అయితే బీజేపీలాగా ఓట్ల కోసం దేవుడిని వాడుకోమని స్పష్టం చేశారు.

## తమతో కలిసి రావాలన్న
## మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి స్పందన

ధోరణి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా విజన్ 2047, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాలను చేరుకోవడానికి కేంద్రంతో కలిసి నడుస్తామని రేవంత్ చెప్పారు. ఎన్నోసార్లు కలిసినా కేంద్ర నుంచి ఆశించిన మద్దతు రాలేదని రేవంత్ అన్నారు. ప్రధాని 2 గంటల పాటు సమయం ఇస్తే తమ ప్రణాళికలను వివరిస్తామని చెప్పారు.

## ఐపీఎల్ లో నేడు ఢిల్లీతో పంజాబ్ ఢీ...

ధర్మశాలలో పిచ్ ఫ్రెష్‌గా ఉందని, ఫాస్ట్ బౌలర్లకు స్వింగ్ లభించే అవకాశం ఉన్నందున ఛేజింగ్‌కు మొగ్గు చూపుతున్నట్లు తెలిపాడు. ఈ మ్యాచ్ కోసం జట్టులో ఏకంగా ఐదు మార్పులు చేసినట్లు వెల్లడించాడు. ఈ సీజన్ లో ఇప్పటివరకు 11 మ్యాచ్ లు ఆడిన ఢిల్లీ జట్టు 7 మ్యాచ్ లలో ఓటమిపాలైంది. మరోవైపు, పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. పిచ్ గురించి ఇప్పుడే అంచనా వేయలేమని, తమ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి సహజమైన ఆటతీరును ప్రదర్శించాలని సూచించాడు. స్వల్ప గాయంతో లాకీ ఫెర్గూసన్ దూరం కావడంతో, అతని స్థానంలో బెన్ ద్వార్షియస్ ఈ మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేస్తున్నాడని ప్రకటించాడు.

## తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా
## గద్వాల విజయలక్ష్మి నియామకం

అన్యాయాలు, వేధింపులను అరికట్టడానికి ఏర్పాటు చేయబడిన చట్టబద్ధమైన సంస్థ. ఇది మహిళలకు న్యాయం చేకూర్చడం, సంక్షేమం మరియు సాధికారత కోసం పనిచేస్తుంది.

## ఇక వారానికి 48 గంటలే పని- ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపు- కొత్త లేబర్ కోడ్ లపై కేంద్రం గెజిట్ నోటిఫికేషన్

కొత్త లేబర్ కోడ్‌లపై తుది నిబంధనలతో 30 గెజిట్లు- మే 8, 9 తేదీల్లో ప్రచురించిన కేంద్రం- కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు- ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం

కార్మిక, ఉద్యోగ వర్గాలకు శుభవార్త. వారానికి 48 గంటల పని పరిమితి, తప్పనిసరిగా వారానికొక విశ్రాంతి దినం, ఓవర్‌టైమ్ పనికి అదనపు చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్లను జారీచేసింది. దీంతో గతంలో నాలుగు కార్మిక కోడ్‌లలో చేసిన ఈ ప్రతిపాదనలు అధికారిక హోదాను పొందాయి. దేశవ్యాప్తంగా కంపెనీలు వీటిని ఇక కచ్చితంగా పాటించాల్సిందే. వాస్తవానికి నాలుగు కార్మిక కోడ్‌లు 2025 నవంబరు 21 నుంచే అమల్లోకి వచ్చాయి. అయితే మే 8, 9 తేదీల్లో వాటికి సంబంధించిన తుది నిబంధనలు, నియమాలతో కేంద్ర ప్రభుత్వం దాదాపు 30 అధికారిక గెజిట్‌లను ప్రచురించింది. దీంతో ఈ కార్మిక సంస్కరణల ప్రక్రియ పూర్తయింది.

కనీస వేతనం లెక్కింపు సూత్రం తొలగింపు

కేంద్ర సర్కారు తాజాగా ప్రచురించిన గెజిట్ నోటిఫికేషన్లలోని అత్యంత కీలకమైన అంశం కార్మికుల కనీస వేతనం. కేంద్రం తొలుత విడుదల చేసిన నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో కనీస వేతనాన్ని ఎలా లెక్కించాలి అనే దానిపై స్పష్టమైన ఫార్ములాను, ప్రమాణాలను పేర్కొంది. కానీ, తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నిబంధనలలో ఆ లెక్కింపు సూత్రాన్ని ప్రభుత్వం తొలగించింది. దీనికి బదులుగా, కనీస వేతన ప్రమాణాలను భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక లేదా సాధారణ ఉత్తర్వు ద్వారా విడిగా ప్రకటిస్తుందని స్పష్టంచేసింది. కనీస జీవన ప్రమాణం, దుస్తులు, గృహవసతి వంటి వాటితో పాటు సముచితంగా భావించే ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎప్పటికప్పుడు కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం కొత్త వేతన నిబంధనలు చెబుతున్నాయి.

ఫ్లోర్ వేజ్‌ను ఇంకా ఖరారు చేయని కేంద్రం

కేంద్ర ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి, తీసుకొచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లలో 'వేతనాల కోడ్ 2019' అనేది అత్యంత ముఖ్యమైన మొదటి కోడ్. ఈ వేతనాల కోడ్‌లోని సెక్షన్ 9 అనేది కేంద్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో 'ఫ్లోర్ వేజ్' (కనీస ప్రాథమిక వేతనం)ను నిర్ణయించే చట్టపరమైన అధికారాన్ని ఇస్తుంది. దీని ప్రకారం, దేశంలోని వివిధ భౌగోళిక ప్రాంతాలకు వేర్వేరు కనీస వేతనాలను కేంద్ర సర్కారు నిర్ణయించొచ్చు. కనీస ప్రాథమిక వేతనం (ఫ్లోర్ వేజ్) నిర్దిష్ట తుది మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం ఇంకా ఖరారు చేయలేదు. ఒక సెంట్రల్ అడ్వైజరీ బోర్డు, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే దీనిపై తుది నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది. కేంద్రం ఒకసారి ఫ్లోర్ వేజ్‌ను ప్రకటిస్తే, దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్ర కార్మికులకు అంతకంటే తక్కువ కనీస వేతనాన్ని నిర్ణయించడానికి వీలు ఉండదు. రాష్ట్రాలు తమ పరిధిలో కనీస వేతన చట్టాలను చేసేటప్పుడు కేంద్ర ఫ్లోర్ వేజ్‌ను ఒక ప్రాథమిక బెంచ్‌మార్క్‌గా కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

కార్మిక సంఘాల వాదన ఇదీ

2700 క్యాలరీల ఆహారం, దుస్తులు, ఇల్లు, పిల్లల చదువుల ప్రాతిపదికన కార్మికుల కనీస వేతనాన్ని నిర్ణయిస్తామని నాలుగు కార్మిక కోడ్‌ల ముసాయిదాలో ప్రతిపాదించారు. అయితే ఈ లెక్కింపు సూత్రాన్ని, గెజిట్ నోటిఫికేషన్లలోని తుది నియమాల నుంచి తొలగించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కనీస వేతనానికి కచ్చితమైన ఫార్ములా అనేది లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వాలు కార్మికుల వాస్తవ ఖర్చులను పట్టించుకోకుండా, ఏకపక్షంగా తక్కువ వేతనాన్ని నిర్ణయించే ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం

# 2027 గోదావరి పుష్కరాలలోపు పోలవరం పూర్తికి సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

2026 ఏప్రిల్ 2 నాటికి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి అయ్యిందని చెప్పారు. గ్యాప్ 1, గ్యాప్ 2లో కీలకమైన ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ప్రజాభిప్రాయ సేకరణ పెండింగ్‌లో ఉండటంతో 2011లో ఇచ్చిన స్టాప్ వర్క్ ఆర్డర్ ఉత్తర్వులను శాశ్వతంగా ఉపసంహరించుకోవాలని కేంద్రమంత్రిని చంద్రబాబు కోరారు. దీనివల్ల పోలవరం ప్రాజెక్టు పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా చేపట్టేందుకు వీలవుతుందని స్పష్టం చేశారు. సాగునీటి అవసరాల దృష్ట్యా మొదట నిర్ణయించిన దానికంటే కుడి, ఎడమ కాల్వల సామర్థ్యం 17,500 క్యూసెక్కులకు పెంచామన్నారు. కాల్వల సామర్థ్యం పెంచిన మేరకు నిధులను రీఎంబర్సు చేయాలని అన్నారు. ప్రాజెక్టు తదుపరి పనులకు నిధులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలోని వివిధ పథకాల పునరుద్ధరణకు నిధుల మంజూరు కోరుతూ లేఖ రాశారు. ఆనకట్ట ఎత్తు పెంచితే విఘాతం: రాష్ట్రవ్యాప్తంగా 297 నీటి వనరుల పునరుద్ధరణకు రూ.285 కోట్ల నిధుల విడుదలకు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. సుప్రీం తీర్పు వచ్చేవరకూ ఆలమట్టి ఎత్తుపై గెజిట్ విడుదల చేయవద్దని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆనకట్ట ఎత్తును 524.25




మీటర్లకు పెంచితే ఏపీ ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని తెలిపారు. కేంద్ర జలశక్తి శాఖకు సీఎం చంద్రబాబు లేఖ: పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు అనుమతుల మంజూరుకు సీఎం చేయాలని కేంద్రమంత్రిని కోరారు. వృథాగా పోయే 200 టీఎంసీల వరద జలాలను మళ్లించేలా ప్రాజెక్టు చేపడుతున్నట్లు వెల్లడించారు. వంశధారపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి గెజిట్ ప్రకారం ముందుకెళ్తామన్నారు. 8 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణం చేపడతామని అన్నారు. అవసరమైన భూసేకరణకు ఒడిశాను ఆదేశించాల్సిందిగా పాటిల్‌కు సీఎం చంద్రబాబు లేఖ ఇచ్చారు. ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తాం: సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. కేంద్రమంత్రి పాటిల్ తో భేటీ అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరవు రహితంగా మార్చే ప్రాజెక్టు పోలవరమని అన్నారు. కేంద్రం అందిస్తున్న సహకారానికి మంత్రి నిమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. 2027 జూన్ నాటికి పోలవరం పూర్తి కానుందని పేర్కొన్నారు. ప్రధాని చేతుల మీదుగా పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ పట్టించుకోని తుంగభద్రకు మొత్తం గేట్లను కొత్తవి నిర్మిస్తున్నామని అన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానం యాక్షన్ ప్లాన్ తయారీపై కేంద్రమంత్రి పాటిల్ తో చర్చించామని నిమ్మల వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఆయన నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. విభజన చట్టంలోని పెండింగ్ హామీల్లో పెండింగ్ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అమరావతిలో మరిన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుపై పలు ప్రతిపాదనలు అందించినట్లు తెలిసింది. ముఖ్యంగా గత ఐదేళ్లలో రాష్ట్రానికి రావలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, కోఆపరేటివ్ శాఖ నుంచి రాష్ట్రానికి మరింత సహకారంతో పాటు పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదలలో జాప్యం లేకుండా చూడాలని కోరారు. అమరావతి పనుల పురోగతిని వివరించి నిధుల సహకారం పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీని కరవు రహితంగా మార్చడంలో పోలవరం కీలకం

మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయనున్నారని వెల్లడించారు. సోమవారం కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. గంటపాటు సాగిన సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ సహా రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంపై మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. పీపీఏ, సీడబ్ల్యూసీ నిర్దేశించిన గడువు ప్రకారం 2027 నాటికి ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి స్పష్టం చేసినట్లు చెప్పారు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలవరం కీలకమని మంత్రి తెలిపారు. వైసీపీ పాలనలో పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు. పోలవరం సివిల్ వర్క్స్, ఆర్ అండ్ ఆర్ అంశాలను కేంద్ర మంత్రికి వివరించామన్నారు. తొలి దశలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు అవసరమైన నిర్మాణాలు పూర్తి చేయడంలో కేంద్రం సహకరించాలని ముఖ్యమంత్రి కోరారన్నారు. గత ఏప్రిల్ నాటికి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, వైసీపీ పాలనలో వాటిని పట్టించుకోలేదని మంత్రి ఆరోపించారు. గత ఏడాది 1 9వ గేటు కొట్టుకుపోయిందని.. కొత్త గేట్ల ప్రారంభోత్సవంపై కేంద్ర మంత్రితో చర్చించామని వెల్లడించారు. గోదావరి కావేరి అనుసంధానం చేసుకుంటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని మంత్రి తెలిపారు. గోదావరి కావేరి ఏ విధంగా ఇంటర్ లింకింగ్ చేయాలన్న దానిపైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గోదావరిలో ప్రతి సంవత్సరం సుమారు 3000 టీఎంసీల వరద నీరు వృథాగా సముద్రంలో కలుస్తోందన్నారు. ఈ మిగులు జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలకు లాభం చేకూరుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు కార్యాచరణ చేపట్టామని రామానాయుడు తెలిపారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కలెక్టర్లతో గ్రౌండ్ వాటర్ సమస్యలపై సమీక్ష నిర్వహించారన్నారు. దేశంలో ప్రయోగాత్మకంగా ఎంసీఏడీ మోడల్ సిస్టమ్‌ను విజయనగరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్మాణంపై సుప్రీం కోర్టులో స్టే ఆర్డర్ ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి అభ్యంతరాలపై చర్చించామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.




# ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు భారత్ తలొగ్గదని నిరూపించాం

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. "సోమనాథ్ దేవాలయ అభివృద్ధిలో శివుడి ఆశీస్సులు ఉన్నాయి. సోమనాథ్ దేవాలయ రూపురేఖలు పూర్తిగా మారుస్తున్నాం. 1951లో సోమనాథ్ దేవాలయ పునర్నిర్మాణం చేపట్టాం. భారత్ తన ప్రాచీన సంస్కృతిని, వారసత్వాన్ని కూడా పరిరక్షించుకుంటుంది. సోమనాథ్ పునర్నిర్మాణ పనుల ద్వారా దీన్ని ప్రపంచానికి చాటాం. భారత్ అంటే వేల ఏళ్ల ఆధ్యాత్మిక చైతన్యం కలిగిన దేశం. అసత్యంపై ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని మన పూర్వీకులు నిరూపించారు. 1998 మే 11న ఇదేరోజు పోఖ్రాన్‌లో అణు పరీక్షలు చేపట్టాం. 1998లో అణు పరీక్షల ద్వారా భారత్ సత్తా చాటాం. అప్పటి అణుపరీక్షలు చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపోయాయి. అణు పరీక్షల తర్వాత అనేక ఆంక్షలు విధించారు ఇబ్బంది పెట్టారు. మనం ఎవరి ఆంక్షలకు తలొగ్గలేదు ధైర్యంగా నిలబడ్డాం. 1998 మే 13న మరో రెండు అణు పరీక్షలు నిర్వహించాం. అటల్ నేతృత్వంలో భారత్ సత్తా అంటే ప్రపంచానికి ఏమిటో చూపించాం. భారత్ ఎవరి ఒత్తిళ్లు, ఆంక్షలకు తలొగ్గదని నిరూపించాం. చంద్రయాన్ ప్రాజెక్టులో రోవర్ దిగేచోటును శివశక్తి పాయింట్ అని పేరు పెట్టాం. శివుడికి, చంద్రుడికి అవినాభావ సంబంధం ఉంది. సోమనాథ్ దేవాలయ సంపదను గజనీ, ఖిల్జీ



అనేకసార్లు దోచుకున్నారు. ఎన్ని సార్లు దాడులు చేసినా సోమనాథ్ దేవాలయం సగర్వంగా నిలబడింది. భారత్ ఆధ్యాత్మిక శక్తి గురించి విధ్వంసకారులకు తెలియదు.

**నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి**

సోమ్‌నాథ్ ఆలయంలో నిర్వహిస్తున్న 'అమృత్ మహోత్సవం'లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. సోమ్‌నాథ్ ఆలయంలో ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'అభిషేకం', 'ధ్వజ పూజ'తో పాటు 'మహా పూజ'లో ఆయన పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా భారత వాయుసేనకు చెందిన 'సూర్యకిరణ్' టీమ్ నిర్వహించిన సాహసోపేతమైన విన్యాసాలు అబ్బురపరిచాయి. అనంతరం సోమ్‌నాథ్ ఆలయ పునర్నిర్మాణానికి నాంది పలికిన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో జరిగే కుంభాభిషేక క్రతువులో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కూడా పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాని నరేంద్ర మోదీ నిర్వహించిన భారీ రోడ్‌షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. సోమనాథ్ వీధులు మోదీ నామస్మరణతో మారుమోగాయి. హెలిప్యాడ్ నుంచి వీర్ హమీర్జీ సర్కిల్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర సాగిన ప్రధాని రోడ్‌షోకు జనం భారీగా తరలివచ్చారు. దారిపొడవునా జాతీయ జెండాలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ఈ రోడ్‌షోలో భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. బంగాల్‌కు చెందిన జానపద కళాకారులు తమ సంప్రదాయ నృత్యాలతో రోడ్‌షోలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 1951లో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పునర్నిర్మిత ఆలయాన్ని ప్రారంభించారు. ఆ చారిత్రక ఘట్టానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ అమృత్ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

# బంగాల్ ఓట్ల తొలగింపు అంశంపై మమతా బెనర్జీకి సుప్రీంకోర్టు వెసులుబాటు

మొదటి పేజీ తరువాయి



ఢిల్లీ: బంగాల్ లో ఎస్ఐఆర్ ద్వారా ఓట్ల తొలగించిన అంశంపై కొత్తగా పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు సూచించింది. ఓట్ల తొలగింపు వల్ల బంగాల్ ఎన్నికల ఫలితాలు ప్రభావితమయ్యాయని భావిస్తున్న వారు, సంబంధిత విభాగాల్లో మళ్లీ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని పేర్కొంది. బంగాల్ లోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ ఐఆర్ ద్వారా తొలగించిన ఓట్ల సంఖ్య కంటే, అభ్యర్థుల గెలుపు మెజారిటీ తక్కువగా ఉందని మాజీ సీఎం మమతా బెనర్జీ సహా పలువురు ఆరోపించారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన సీజేఐ సూర్యకాంత్ , జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీల ధర్మాసనం, ఓట్ల తొలగింపు అంశంపై కొత్త పిటిషన్లు దాఖలు చేయవచ్చని పేర్కొంది.అంతకు ముందు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్ ) ప్రభావం, బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పడిందని టీఎంసీ సుప్రీంకోర్టుకు తెలిపింది. ఎస్ ఐఆర్ వల్ల కనీసం 31 స్థానాల్లో ఫలితాలు ప్రభావితమయ్యాయని పేర్కొంది. తృణమూల్ తరఫు న్యాయవాదులు కల్యాణ్ బెనర్జీ, మేనక గురుస్వామి తమ వాదనలు వినిపిస్తూ, ఎస్ ఐఆర్ ప్రక్రియ చేపట్టి, బంగాల్ లో ఏకంగా 91 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని, దీని వల్ల ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యాయని పేర్కొన్నారు. కనీసం 31 అసెంబ్లీ నియోజక వర్గాల్లో బీజేపీ, తృణమూల్ అభ్యర్థుల మధ్య ఉన్న ఓట్ల తేడా కంటే, ఎస్ ఐఆర్ ద్వారా తొలగించిన ఓట్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఉదాహరణకు, ఒక నియోజక వర్గంలో టీఎంసీ అభ్యర్థి కేవలం 862 ఓట్ల తేడాతో ఓడిపోగా, అదే కేంద్రంలో ఎస్ ఐఆర్ ద్వారా 5000 కంటే ఎక్కువ మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని వారు సర్వోన్నత న్యాయస్థానికి తెలిపారు. అంతేకాదు బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ మధ్య ఓట్ల తేడా కేవలం 32 లక్షలు మాత్రమేనని కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. మరోవైపు ఎస్ ఐఆర్ ట్రిబ్యునల్ పనిచేస్తున్న వేగాన్ని బట్టి చూస్తే, ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న 34 లక్షల తొలగించబడిన ఓటర్ల సమస్యను పరిష్కరించడానికి మరో నాలుగు ఏళ్లు పట్టే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఎన్నికల కమిషన్ ఈ వాదనలను తీవ్రంగా ఖండించింది. ఈ విషయంలో 'ఎలక్షన్ పటిషన్' దాఖలు చేయడమే సరైన మార్గమని పేర్కొంది. ఎస్ ఐఆర్ ప్రక్రియ, ఓటర్ల చేర్పులు, తొలగింపులపై వచ్చే అప్పీళ్ల విషయంలో పోల్ ప్యానెల్ జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేసింది. ఎన్ ఐఏ దర్యాప్తు మరోవైపు బంగాల్ , మాల్దాలోని మోతాబరిలో న్యాయమూర్తులను ముట్టడించిన అంశంపై సుప్రీంలో విచారణ జరిగింది. అయితే ఈ కేసుపై ఎన్ ఐఏ దర్యాప్తు నివేదికను సమర్పించడానికి అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్ వీ రాజు మరింత సమయం కోరారు. దీనితో చీఫ్ జస్టిస్ సూర్యాకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం వచ్చే రెండు నెలల్లోగా దర్యాప్తును పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశించింది. అంతేకాదు, నిందితులపై అని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. ఇటీవల ముగిసిన బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో, మొత్తం 294 సీట్లకుగాను బీజేపీ 207 సీట్లు కైవసం చేసుకుంది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 80 సీట్లకే పరిమితమై ఓటమి పాలైంది. దీనితో బంగాల్ లో తొలిసారి బీజేపీ సర్కార్ కొలువుదీరింది. కాగా, ఈసారి జరిగిన బంగాల్ ఎన్నికల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదు అయ్యింది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎంత భారీ ఎత్తున ఓటింగ్ నమోదు కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

# వారికి ప్రభుత్వం గుడ్‌న్యూస్.. భారీగా నియామకాలు

మొదటి పేజీ తరువాయి

బోర్డు ద్వారా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### నర్సింగ్ రంగంలో భారీ ఉద్యోగావకాశాలు..

తెలంగాణలో నర్సింగ్ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయి. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు మరింత బలోపేతం..

ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్యసేవలు మరింత బలోపేతం అవుతాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో



వైద్యసేవలను విస్తరించేందుకు కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు ఉపయోగపడనున్నారని పేర్కొన్నారు.

### నర్సుల సేవలకు గుర్తింపుగా కార్యక్రమం..

ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా మారింది. కరోనా కాలంలో నర్సులు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ, ఆరోగ్యరంగంలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంది. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సులు ముందుండి సేవలందిస్తున్నారని, వారి సేవలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

### యువతలో ఆనందం..

భారీ స్థాయిలో నర్సింగ్ పోస్టుల భర్తీతో ఎంపికైన అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. చాలాకాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న తమకు ఇది పెద్ద ఊరటనిచ్చిందని పలువురి నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఆరోగ్యరంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టడం వల్ల భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

# సంపాదకీయం

## సమాజం మారకుండా భాష మారుతుందా?

భాషలో అసమానత గురించి, ఈ విషయంలో స్త్రీలకు జరుగుతున్న అన్యాయం గురించి కొండబాబు గారి ఆవేదన అర్థవంతమైనదే ('భాషలో అసమానతను ఎలా సరిచేద్దాం?' వివిధ: 13.04.2026). అయితే ఇక్కడ ఒక మౌలిక ప్రశ్న వేసుకోవాలి. సమాజంలో ఎన్నో అసమానతలున్నాయి. తరతరాల ఈ అసమానతలు మన రక్తంలో జీర్ణించుకుపోయి ఉన్నాయి. సమాజంలోని అసమానతల ప్రతిబింబమే భాషలోని అసమానతలు కూడా. పురుషాధిక్య వ్యవస్థలో స్త్రీల పట్ల చిన్నచూపు సర్వసాధారణమైపోయింది. స్త్రీవాద ఉద్యమాల వల్ల కొద్దిమందిలోనైనా కొంత స్పృహ వచ్చింది కానీ పూర్తి మార్పు రాలేదు. ఈ సామాజిక అసమానతల్ని రూపుమాపే ప్రయత్నం చేయకుండా కేవలం భాషలోని అసమానతల్ని తొలగించడం సాధ్యం కాదు.

జంతువులు, వస్తువులతోబాటు స్త్రీలను కూడా అమహత్తులతో చేర్చారని కొండబాబు విమర్శ. సంస్కృతంలోని లింగ వివక్షకూ, తెలుగులోని లింగ వివక్షకూ చాలా తేడా ఉంది. సంస్కృతంలోని పదాలన్నిటినీ పుంలింగ, స్త్రీలింగ, నపుంసక లింగాలుగా విభజించారు. ఇరాన్ యుద్ధం వల్ల ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నుంచి 60 రోజుల వ్యవధిలో రూపాయి విలువ 5.35శాతం క్షీణించింది. ప్రపంచ ముడిచమురు ఎగుమతుల్లో దాదాపు 20శాతం హర్మూజ్ జలసంధి గుండానే రవాణా అవుతాయి. యుద్ధం కారణంగా దీనికి అంతరాయం కలగడంతో చమురు ధరలు పెరిగిపోతున్నాయి. నిరుడు మే-డిసెంబరు మధ్య పీపా ముడిచమురు ధర సుమారు 58-60 డాలర్ల మధ్య స్థిరంగా నమోదైంది. అయితే, ఈ ఏడాది ఫిబ్రవరి చివరలో ఇరాన్ యుద్ధం మొదలుకావడంతో ఏప్రిల్ నాటికి పీపా చమురు ధర 108 డాలర్లకు చేరి, ప్రస్తుతం 85-100 డాలర్ల మధ్య కొనసాగుతోంది. మన ముడిచమురు దిగుమతుల విలువ 2025-26లో దాదాపు 18వేల కోట్ల డాలర్ల నుంచి 18,500 కోట్ల డాలర్లు. నిజానికి, నిరుడు ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు జరిగిన దిగుమతుల విలువ 9,070 కోట్ల డాలర్లే. కానీ, ఈ ఏడాది జనవరి-ఏప్రిల్ మధ్య పెరిగిన ధరల వల్ల ముడిచమురు దిగుమతుల మొత్తం విలువ ఏకంగా 18,500 కోట్ల డాలర్లకు చేరుకుంది. నెలవారీ బిల్లు అదనంగా సుమారు 800-900 కోట్ల డాలర్ల మేర పెరిగిపోయింది. అదీకాక, ఈ చెల్లింపుల కోసం అమెరికా డాలర్లను మరింతగా కొనాల్సి వస్తోంది. అలా డాలర్‌కు పెరిగిన డిమాండ్ రూపాయి విలువపై ఒత్తిడి తెస్తోంది. భారత్ తన ముడిచమురు, గ్యాస్ అవసరాల్లో 80-90శాతం దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. అందువల్లే ఇంధన ధరలు ఏమాత్రం పెరిగినా దిగుమతి బిల్లు, వాణిజ్య లోటు, ఉత్పత్తి వ్యయాలు పెరిగిపోతున్నాయి. పుంలింగాలంటే పురుష వాచక శబ్దాలు కాదు, స్త్రీ లింగాలంటే స్త్రీ వాచక శబ్దాలు కాదు, నపుంసక లింగాలంటే జంతువులూ, వస్తువులూ కాదు. శబ్దాలన్నిటినీ కుప్పగా పోసి దోసిళ్లతో మూడు డబ్బాలకెత్తి మూడు పేర్లు పెట్టారు. పురుష వాచక, స్త్రీ వాచక శబ్దాలు అన్ని లింగాలలోనూ ఉంటాయి. ఉదాహరణకు 'దారాః' అనే శబ్దం స్త్రీ వాచకమైనా పుంలింగ శబ్దం. 'వృక్షః' అనేది పురుష వాచకం కాకపోయినా, పుంలింగ శబ్దం. కాని తెలుగులో అలా కాదు. పురుష వాచకాల్ని మహద్వాచకాలుగా, స్త్రీ వాచకాల్ని మహతీ వాచకాలుగా, ఇతర శబ్దాల్ని అమహద్వాచకాలుగా అర్థవంతంగా విభజించారు. అయితే క్రియాపదాల విషయంలో మాత్రం స్త్రీలకు సంబంధించిన వాటిని కూడా జంతువులు, వస్తువులకు సంబంధించిన పదాలతోనే వచ్చింది, పోయింది అనే ఉపయోగిస్తున్నాం. దీనికి కొండబాబు హేతుబద్ధంగా ఒక సూచన చేస్తున్నారు. పురుషులకు వాడే 'డు' టవర్గాక్షరం, స్త్రీలకు వాడే 'ది' తవర్గాక్షరం. కాబట్టి జంతువులకూ వస్తువులకూ పవర్గాక్షరం అయిన 'బి'ని వాడాలంటున్నారు. కానీ 'వచ్చింబి' అనేది పలకడానికి వినడానికి బాగా లేదు. జనం దీన్ని అంగీకరించడం కష్టం. భాష విషయంలో అలవాటు, సౌలభ్యం చూస్తారే గాని, హేతుబద్ధంగా ఆలోచించి కొత్త మార్పుల్ని స్వీకరించడం జరగదు. పూర్వం స్త్రీ పురుషులిద్దరికీ 'వచ్చెను' లాంటి సామాన్య రూపాలుండేవని కొండబాబు అన్నారు. అది స్త్రీ పురుషుల్ని సమానంగా చూసే దృష్టితో వచ్చింది కాదు. అది గ్రాంథిక భాషా రూపం. గ్రాంథిక భాషలో పురుషులకూ, స్త్రీలకూ, జంతువులకూ ఒకే క్రియారూపం 'వచ్చెను' అనేది. పురుషులకూ, స్త్రీలకూ 'రు' అని బహువచన రూపాన్నయినా వాడొచ్చని మరొక పరిష్కారాన్ని కూడా సూచించారు కొండబాబు. ఇది కొంత ఫరవాలేదు. అయితే ఈ బహువచన రూపాన్ని ఏకవచనంలో అన్ని సందర్భాల్లో వాడటం అలవాటు లేని వ్యవహారం కాబట్టి ఆచరణలో అంత సులభం కాదు. అసమానతల్ని ప్రతిబింబించే కొన్ని పదాలకు సరైన ప్రత్యామ్నాయ పదాలు ఒక్కోసారి వెంటనే దొరకవు. ఒకవేళ దొరికినా వాటిని వ్యవహారంలోకి తీసుకురావడం కష్ట సాధ్యం. మనిషిని గురించి చెప్పేటప్పుడు సాధారణంగా 'మానవుడు' అని ఉపయోగిస్తుంటాం. ఇది పురుష వాచకమే. కాని అందులో స్త్రీపురుషులిద్దరూ ఉంటారు. 'మనిషి' అనేది ఇద్దర్నీ తెలియజేసినా, 'మానవుడు' అనే మాటకే ఉపయోగం ఎక్కువ. వందల ఏళ్ల అలవాటు సులభంగా మారదు.

# దిగుమతులు తగ్గితేనే... రూపాయికి బలం!



కొంతకాలంగా ప్రపంచ మార్కెట్లో మన రూపాయి తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతోంది. మొన్న మే ఎనిమిదో తేదీ నాటికి, సరిగ్గా ఏడాది కాలంలో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం రేటు 83.85 నుంచి 95.40కు పడిపోయింది. అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఇది తీవ్ర విఘాతకరం. రూపాయి విలువ తరిగిపోవడం పెట్టుబడిదారులు, వ్యాపార వర్గాలు, నియంత్రణ సంస్థలతో పాటు ప్రభుత్వానికీ ఆందోళన పెంచుతోంది. అసలు రూపాయి ఎందుకు బలహీనపడుతోంది? ఈ సమస్యను ఎలా అధిగమించగలం? భారతీయ రూపాయిని బలహీనపరచేంతటి పెనుమార్పులేవీ గడచిన ఏడాది కాలంలో దేశీయ స్థూల ఆర్థికాంశాల్లో సంభవించలేదు. అయినాసరే, ఈ ఏడాది మార్చి-ఏప్రిల్ మధ్య ఆసియాలోనే అత్యంత బలహీనమైన కరెన్సీగా మన రూపాయి నిలిచింది. ఈ దుస్థితికి పలు జాతీయ, అంతర్జాతీయ పరిణామాలే ప్రధాన కారణం. అమెరికా నిరుడు సుంకాలను పెంచడం, ఇరాన్ యుద్ధం వల్ల అంతర్జాతీయ వాణిజ్యం అనిశ్చితికి గురైంది. దాంతో నిరుడు జులైలో రూపాయి విలువ 2.7శాతం తగ్గింది. భారతీయ మూలధన మార్కెట్ల నుంచి విదేశీ మదుపరులు పెట్టుబడులను ఉపసంహరించుకోవడం, రూపాయలను డాలర్లుగా మార్చుకోవడంతో భారతీయ కరెన్సీ విలువ మరింత క్షీణించింది. సాధారణంగా, భారత్‌లో వడ్డీరేట్లు అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేటు కంటే ఎక్కువగానే ఉంటాయి. ఇది విదేశీ మూలధనాన్ని ఆకర్షించి, రూపాయి విలువకు మద్దతు ఇస్తుంది. ఇప్పుడు కూడా మన వడ్డీరేట్లు అమెరికా కంటే 0.75శాతం ఎక్కువే. లెక్క ప్రకారం ఇది విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలి. కానీ, ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల అంతర్జాతీయ విపణిలో ముడిచమురు ధరలు పెరగడం ప్రపంచ వాణిజ్యాన్ని మందగింపజేస్తోంది. వీటన్నింటి వల్లా రూపాయి ఆశించిన స్థాయిలో బలం పుంజుకోలేదు.

### డాలర్‌కు పెరిగిన డిమాండ్

ఇరాన్ యుద్ధం వల్ల ఈ ఏడాది ఫిబ్రవరి చివరి నుంచి 60 రోజుల వ్యవధిలో రూపాయి విలువ 5.35శాతం క్షీణించింది. ప్రపంచ ముడిచమురు ఎగుమతుల్లో దాదాపు 20శాతం హర్మూజ్ జలసంధి గుండానే రవాణా అవుతాయి. యుద్ధం కారణంగా దీనికి అంతరాయం కలగడంతో చమురు ధరలు పెరిగిపోతున్నాయి. నిరుడు మే-డిసెంబరు మధ్య పీపా ముడిచమురు ధర సుమారు 58-60 డాలర్ల మధ్య స్థిరంగా నమోదైంది. అయితే, ఈ ఏడాది ఫిబ్రవరి చివరిలో ఇరాన్ యుద్ధం మొదలుకావడంతో ఏప్రిల్ నాటికి పీపా చమురు ధర 108 డాలర్లకు చేరి, ప్రస్తుతం 85-100 డాలర్ల మధ్య కొనసాగుతోంది. మన ముడిచమురు దిగుమతుల విలువ 2025-26లో దాదాపు 18వేల కోట్ల డాలర్ల నుంచి 18,500 కోట్ల డాలర్లు. నిజానికి, నిరుడు ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు జరిగిన దిగుమతుల విలువ 9,070 కోట్ల డాలర్లే. కానీ, ఈ ఏడాది జనవరి-ఏప్రిల్ మధ్య పెరిగిన ధరల వల్ల ముడిచమురు దిగుమతుల మొత్తం విలువ ఏకంగా 18,500 కోట్ల డాలర్లకు చేరుకుంది. నెలవారీ బిల్లు అదనంగా సుమారు 800-900 కోట్ల డాలర్ల మేర పెరిగిపోయింది. అదీకాక, ఈ చెల్లింపుల కోసం అమెరికా డాలర్లను మరింతగా కొనాల్సి వస్తోంది. అలా డాలర్‌కు పెరిగిన డిమాండ్ రూపాయి విలువపై ఒత్తిడి తెస్తోంది. భారత్ తన ముడిచమురు, గ్యాస్ అవసరాల్లో 80-90శాతం దిగుమతుల ద్వారానే తీర్చుకుంటోంది. అందువల్లే ఇంధన ధరలు ఏమాత్రం పెరిగినా దిగుమతి బిల్లు, వాణిజ్య లోటు, ఉత్పత్తి వ్యయాలు పెరిగిపోతున్నాయి. దేశంలో ఇంధన ధరలను పెంచితే సరకు రవాణా ఖర్చులు అధికమై, వినియోగదారులపై మరింత భారం పడుతుంది. 2024 నుంచి 2025 వరకు చిల్లర వర్తకంలో ద్రవ్యోల్బణం రిజర్వు బ్యాంకు నిర్దేశించిన 4శాతం కంటే తక్కువగానే ఉంది. 2025 డిసెంబర్ నాటికి 1.7శాతానికి తగ్గిన ద్రవ్యోల్బణం, ఈ ఏడాది ఫిబ్రవరి-ఏప్రిల్ మధ్య అకస్మాత్తుగా 3.81 శాతానికి పెరిగింది. దేశీయ వాణిజ్య లోటు 2025 చివరిలో ఎక్కువై, ఈ ఏడాది జనవరి నాటికి 3,468 కోట్ల డాలర్లకు చేరింది. బంగారం, వెండికి గిరాకీ పెరగడం వల్ల వాణిజ్య లోటు మరింత పెరగాల్సి ఉన్నా, ఆశ్చర్యకరంగా మార్చి చివరి నాటికి 2,067 కోట్ల డాలర్లకు తగ్గింది. ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి మూసివేత వల్ల చమురు, గ్యాస్ రవాణాకు ఆటంకం ఏర్పడినప్పటికీ, ఎగుమతులు 3,892 కోట్ల డాలర్లకు పెరిగాయి. పశ్చిమాసియాకు వాణిజ్యం తగ్గినా, అమెరికాకు ఎగుమతులు పెరగడమే దీనికి కారణం.

### అతిగా ఆధారపడొద్దు...

ఇరాన్ యుద్ధం నేపథ్యంలో- భారతదేశ ఆర్థిక వ్యవస్థపైనా, రూపాయి విలువపైనా పడుతున్న ప్రతికూల ప్రభావాలను పరిమితం చేయడానికి రిజర్వు బ్యాంకు జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. రూపాయి మారకం రేటును స్థిరీకరించడానికి జోక్యం చేసుకున్నప్పటికీ, ముడిచమురు ధరలు పెరగడం ఆర్థికంగా ఒత్తిడి పెంచింది. దాంతో దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు మందగించాయి. మొన్న మార్చిలో పారిశ్రామిక ఉత్పత్తి అయిదు నెలల కనిష్ఠస్థాయి అయిన 4.1శాతానికి చేరింది. యుద్ధం తెచ్చిన ఇబ్బందుల వల్ల జీడీపీ వృద్ధిరేటు అంచనాను 7.5శాతం నుంచి 6.3శాతానికి తగ్గించాల్సి వచ్చింది. చమురేతర విదేశీ వాణిజ్యం, వడ్డీరేట్లలో భారత్‌కు అనుకూల పరిస్థితులే ఉన్నాయి. కానీ, ముడిచమురు దిగుమతులపైనే అధికంగా ఆధారపడటం వల్ల రూపాయి విలువ క్షీణించి, ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ప్రపంచ మార్కెట్‌లో భారత్ బలమైన శక్తిగా ఎదగాలన్నా, రూపాయిని అంతర్జాతీయ కరెన్సీగా ఆమోదించాలన్నా, స్వయంసమృద్ధ ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాల్సిందే. దిగుమతులపై అతిగా ఆధారపడటాన్నీ తగ్గించుకోవాలి. అది పెద్ద ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా, బలమైన ఆర్థిక వ్యవస్థగా మారినప్పుడే సాధ్యమవుతుంది. ఏదిఏమైనా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఎగుమతి సామర్థ్యాన్ని విస్తరించి, దీర్ఘకాలిక మూలధన ప్రవాహాలను స్థిరంగా ఆకర్షించడం ద్వారానే రూపాయిని బలీయమైన కరెన్సీగా నిలబెట్టగలుగుతాం.

# సైన్స్ నోబెల్... సాధించగలమా?



ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సీవీ రామన్‌కు 1930లో నోబెల్ పురస్కారం దక్కింది. పదార్థాల స్వరూప స్వభావాలను నాశనం చేయకుండానే- కేవలం కాంతి ద్వారా ఘన, ద్రవ, వాయు పదార్థాల నిర్మాణాన్ని విశ్లేషించగల స్పెక్ట్రోస్కోపీ, సంబంధిత సాంకేతిక విజ్ఞానాన్ని రామన్ ఆవిష్కరించారు. అయితే, సైన్స్ రంగంలో మరో 'నోబెల్'ను నేటి భారతం ఎప్పుడు సాధిస్తుందన్నది ప్రశ్నగానే మిగిలిపోతోంది! కొంతకాలంగా అగ్రశ్రేణి భారతీయ శాస్త్రవేత్తలు మెరుగైన పరిశోధనా వసతులు, అవకాశాలు ఉన్న విదేశాలకు వెళ్లిపోతున్నారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ అధ్యయనం ప్రకారం, సుమారు 40శాతం భారతీయ శాస్త్రవేత్తలు యూరప్, అమెరికా వంటి దేశాల్లో పనిచేస్తున్నారు. ఈ మేధావలస మన శాస్త్ర, సాంకేతిక ప్రగతిని దెబ్బతీయడమే కాకుండా, అనుభవజ్ఞులైన నిపుణులను దేశానికి దూరం చేస్తోంది. దాంతో అత్యుత్తమ పరిశోధనా మార్గదర్శకత్వం కొరవడి, నోబెల్ సాధించే అవకాశాలకు గండి పడుతోంది.

### ప్రపంచస్థాయి వసతులకు కొరత

మన దేశం ప్రాథమిక పరిశోధనల కంటే అప్లైడ్ రీసెర్చికే అధిక ప్రాధాన్యమిస్తోంది. అందులోను, కేటాయించిన నిధుల్లో కేవలం 30శాతమే ప్రాథమిక పరిశోధనలకు వెచ్చిస్తున్నట్లు సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నివేదిక వెల్లడిస్తోంది. అవి ఏమూలకూ సరిపోవడం లేదు. దాంతో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు, పరిశోధకులు, మేధావులు, విద్యార్థులు వెరసి ఏటా సుమారు 70వేల మంది ఆయా దేశాలకు వెళ్లిపోతున్నారు. అమెరికాలోని టాప్-50 వర్సిటీలకు నాయకత్వం వహిస్తున్నవారిలో 70శాతానికి పైగా భారతీయ అమెరికన్లే. దాదాపు 22వేల మంది ప్రవాస భారతీయులు అక్కడ బోధన, పరిశోధనా రంగాల్లో డీన్‌లుగా, హెచ్‌వోడీలుగా, ప్రొఫెసర్లుగా పనిచేస్తున్నారు. భారత సంతతికి చెందిన ఎంతోమంది అధ్యాపకులు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్(స్టెమ్) పరిశోధనలకు మార్గదర్శకత్వం వహిస్తూ- ప్రపంచస్థాయి శాస్త్రవేత్తలను, సాంకేతిక నిపుణులను, ఆవిష్కర్తలను, వ్యాపార దిగ్గజాలను అగ్రరాజ్యానికి అందిస్తున్నారు. వారిలో కొందరు సాంకేతిక, వైద్య, భౌతిక శాస్త్రాల్లో విశేషంగా కృషిచేస్తూ, నోబెల్ బహుమతి కోసం పోటీపడుతున్నారు. మన పరిశోధనా రంగం మాత్రం అరకొర వసతులతోనే నెట్టుకొస్తోంది. 2026 ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల ర్యాంకుల్లో ఒక్కటంటే ఒక్క భారతీయ విద్యాసంస్థ కూడా తొలి వంద వర్సిటీల జాబితాలో చోటు దక్కించుకోలేకపోయింది. మన దగ్గర ప్రాథమిక బడుల నుంచి యూనివర్సిటీల వరకు సైన్స్ బోధన చాలా తీసికట్టుగా ఉంటోంది. సైన్స్, గణితాల్లో మెరుగుపడాలంటే విమర్శనాత్మక ఆలోచన, ఆచరణాత్మక అభ్యాసాలను పాఠ్యాంశాల్లో చేర్చడం; ఉపాధ్యాయుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడం; అధునాతన బోధనా పద్ధతులను అనుసరించడం ముఖ్యమని 'వార్షిక విద్యా స్థితిగతుల నివేదిక-2024' పేర్కొంది. మంచి ర్యాంకులు సాధించి అగ్రశ్రేణి ఇంజినీరింగ్ కాలేజీల్లో చదివే కొద్దిమంది విద్యార్థులే ప్రపంచస్థాయి అవకాశాలను అందుకుంటున్నారనీ; మిగిలినవారు నాణ్యమైన బోధన, వసతులు కొరవడిన కాలేజీల్లో చదువుతూ ఎలాంటి పారిశ్రామిక నైపుణ్యాలనూ అలవర్చుకోలేకపోతున్నారని 2022 నాటి ఏఐసీటీఈ నివేదిక విశ్లేషించింది. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనుకుంటున్న ఇండియా- అగ్రశ్రేణి శాస్త్రవేత్తలు, పరిశోధకులను తయారు చేసుకోవడంపై దృష్టి సారించాల్సిన తరుణమిది. ప్రతిభావంతులను స్వదేశానికి రప్పించడం, వారి సేవలను వినియోగించుకోవడంపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వాలు ప్రపంచస్థాయి రీసెర్చి సెంటర్లను నెలకొల్పడం, పరిశోధన-అభివృద్ధి(ఆర్అండ్‌డీ)కి పెద్దయెత్తున నిధులు వెచ్చించడం వంటి చర్యలకు పూనుకోవాలి. ఇటీవలి ఆర్థిక సర్వేలో ఆర్అండ్‌డీకి జీడీపీలో 0.64శాతం ఖర్చు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే ఇది చాలా తక్కువ. ఇజ్రాయెల్ తన జీడీపీలో 6శాతం, దక్షిణ కొరియా 5, అమెరికా 3.4, చైనా 2.5శాతం మేర ఆర్అండ్‌డీకి వెచ్చిస్తున్నాయి. ఈ అంతరాన్ని తగ్గించడం కోసమని ఇండియా లక్ష కోట్ల రూపాయలతో 'పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణల నిధి(ఆర్‌డీఐ)'ని ఏర్పాటు చేసింది. ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించేందుకు 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చి ఫౌండేషన్'ను నెలకొల్పింది. వీటి నుంచి ఆశించిన ఫలితాలు అందుకోవాలంటే కొంతకాలం నిరీక్షించక తప్పదు.

### అరకొర పేటెంట్లతోనే సరి...

దేశీయ పరిశోధన-అభివృద్ధి రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం 41శాతం. అమెరికా, చైనా, దక్షిణ కొరియా, ఈయూ దేశాల్లో అది 75శాతం పైనే. కాబట్టి, ఆర్అండ్‌డీలో ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించేలా కేంద్రం దృష్టి సారించాలి. భారత్ అంతరిక్ష, రక్షణ, ఐటీ రంగాల్లో గొప్ప విజయాలు నమోదు చేసినా- విజ్ఞానశాస్త్ర పరిశోధనల్లో అరకొర పేటెంట్లతోనే సరిపెట్టుకుంటోంది. అయితే, ప్రపంచ సాంకేతిక రంగంలో నెలకొన్న పోటీని తట్టుకునేందుకు ఆర్అండ్‌డీకి ఇండియా ఇప్పుడు ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించేందుకూ ప్రణాళికలను రచిస్తోంది. శాస్త్ర, పరిశోధనా రంగాల్లో మహిళల వాటాను పెంచేందుకు ప్రత్యేక పథకాలను సిద్ధం చేస్తోంది. ఇవన్నీ ఫలించి, ప్రపంచానికి మేటి శాస్త్రవేత్తలను అందిస్తాయని ఆశిద్దాం.

# నిరంతర వాహిని.. వచన కవిత్వం




తెలుగు సాహిత్యంలో వచన కవితా ఉద్యమం ఒక సువర్ణ అధ్యాయం. ఒకప్పుడు ఛందస్సు, ప్రాస, అలంకారాల బందిఖానాలో ఉన్న తెలుగు కవిత్వాన్ని వీధుల్లోకి తెచ్చి, సామాన్యుడి గొంతును వినిపించిన అద్భుత ప్రక్రియ వచన కవిత. అయితే, దశాబ్దాలు గడిచేకొద్దీ ఈ ప్రక్రియ పట్ల భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు విమర్శకులు వచన కవితా ప్రవాహం పాతబడిందని, అందులో పస తగ్గిందని వాదిస్తుంటే, మరికొందరు అది కొత్త పుంతలు తొక్కుతూ మరింత లోతైన, సూక్ష్మమైన భావ వ్యక్తీకరణకు వేదిక అవుతున్నదని బలంగా నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో వచన కవితా వికాసాన్ని ఒకసారి విశ్లేషించుకుంటే, అది పాతబడటం కాదని, కేవలం తన రూపాన్ని మార్చుకుంటూ పరిణామం చెందుతున్నదని స్పష్టమవుతున్నది. ఒకప్పుడు వచన కవిత అంటే ఉద్వేగం, నిరసన, సామాజిక మార్పు కోసం పిలుపునిచ్చే ఒక శక్తివంతమైన ఆయుధం. విప్లవ కవిత్వ కాలంలో అది సమాజంలోని అన్యాయాలను ఎండగట్టే నిప్పుకణికలా పనిచేసింది. అప్పటి కవిత్వంలో వాడిన భాష, పదాలు, వస్తువు అన్నీ ఒక ప్రత్యేక ఆవేశాన్ని కలిగి ఉండేవి. ఆ కవితలు పాఠకుడిని ఆలోచింపజేయటమే కాకుండా కదిలించేవి. కాలక్రమేణా ఆ ఉద్వేగం తగ్గింది. దీనినే కొందరు పాతబడటం అని భావిస్తున్నారు. కానీ, కవిత్వం అంటే కేవలం నినాదాలు మాత్రమే కాదు కదా! సమాజంలో మార్పు వచ్చినప్పుడు, వ్యక్తుల ఆలోచనా దృక్పథం మారినప్పుడు కవిత్వం కూడా తన శైలిని మార్చుకోవటం సహజం. నేడు వచన కవిత తన ఆవేశాన్ని తగ్గించి, అంతర్మథనాన్ని పెంచుకున్నది. బయట ప్రపంచంలోని యుద్ధాల కంటే, మనిషి లోపల జరుగుతున్న యుద్ధాలను, ఒంటరితనాన్ని, ఉనికిని వెతుక్కొనే ప్రయత్నాన్ని నేటి కవిత్వం ప్రతిబింబిస్తున్నది. కొత్త పుంతల విషయానికి వస్తే..నేటి వచన కవితలో 'నిశితమైన పరిశీలన' పెరిగింది. ఒకప్పుడు పెద్ద పెద్ద కవితా సంపుటాలు రాస్తేనే అది కవిత్వంగా చెలామణి అయ్యేది. ఇప్పుడు 'మినీ కవితల' కాలం నడుస్తున్నది. రెండు లేదా మూడు లైన్లలోనే ఒక పెద్ద జీవిత సత్యాన్ని ఆవిష్కరించటం నేటి కవులకు అలవాటైంది. ఇది మనిషికి సమయం లేని, ఆత్రుతగా పరుగెత్తే ఈ డిజిటల్ కాలానికి సరిగ్గా సరిపోతుంది. కవిత్వం ఇప్పుడు సుదీర్ఘమైన వర్ణనల నుంచి 'సందేశాత్మకమైన సంక్షిప్తత' వైపు ప్రయాణిస్తున్నది. భాషాపరంగా చూస్తే, అచ్చమైన తెలుగు పదాలతో పాటు, ఆధునికతను ప్రతిబింబించే కొత్త పదబంధాలను కవులు సృష్టిస్తున్నారు. సాంకేతికత, అంతరిక్షం, పర్యావరణం, మానవ సంబంధాల సంక్లిష్టత వంటి అంశాలు నేటి కవిత్వంలో ప్రధాన వస్తువులుగా మారాయి. అంటే, వస్తువు మారుతున్నది, శిల్పం మారుతున్నది, కానీ కవిత్వపు ఆత్మ మాత్రం సజీవంగానే ఉన్నది. డిజిటల్ మాధ్యమాల ప్రభావం వచన కవితపై విపరీతంగా ఉన్నది. బ్లాగులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి వేదికలు కవిత్వాన్ని సామాన్యుడికి మరింత చేరువ చేశాయి. ఎక్కడో మూలన కూర్చున్న ఒక యువ కవి రాసిన కవిత, క్షణాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వేలమందికి చేరుతున్నది. ఇది కవిత్వానికి కొత్త ప్రాణం పోసింది. అయితే, ఈ వేగంలో కవిత్వ నాణ్యత పడిపోతున్నదనే విమర్శ కూడా ఉన్నది. ఏది కవిత్వమో, ఏది కేవలం భావోద్వేగాల సంపుటియో తేల్చుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు పాఠకుడిపై, విమర్శకులపై పెరిగింది. ఈ పోటీలో నిలబడాలంటే కవి మరింత సృజనాత్మకంగా ఆలోచించాల్సి వస్తున్నది. అందుకే, నేడు వచన కవిత పాతబడటం లేదు, అది ఒక పరీక్షా సమయాన్ని ఎదుర్కొంటున్నది. ఈ పరీక్షలో గెలిచిన కవిత్వం మాత్రమే చిరస్థాయిగా నిలుస్తుంది. వచన కవితా వికాసం గురించి మాట్లాడుకునేటప్పుడు, మనం మర్చిపోకూడని విషయం ఒకటి ఉన్నది. అది మనిషి మనుగడకు సంబంధించినది. సమాజంలో అన్యాయాలు, వివక్ష ఉన్నంతకాలం కవిత్వానికి నిరసన అవసరం. మానవ సంబంధాల్లోని ఆర్ద్రత, ప్రకృతి పట్ల ప్రేమ, మరణం పట్ల భయం, జీవితం పట్ల ఆశ ఉన్నంతకాలం కవిత్వానికి వ్యక్తీకరణ అవసరం. ఇవన్నీ ఉన్నంతకాలం వచన కవితా రూపం, శైలి ఎంత మారినా, అది నిత్యనూతనంగానే ఉంటుంది. వచన కవిత కేవలం రాయటం మాత్రమే కాదు, అది చూసే దృక్పథం. మనం లోకాన్ని చూసే కండ్లు మారినప్పుడు, మనం రాసే కవిత కూడా మారుతుంది. పాతాళంలో ఉన్న విషయాన్ని భూమి మీదకు తెచ్చిన కవిత్వం ఇప్పుడు అంతరిక్షంలోకి కూడా అడుగుపెడుతున్నది. వచన కవిత పాతబడిందా? లేక కొత్త పుంతలు తొక్కుతున్నదా? అనే ప్రశ్నకు సమాధానం పాఠకుడి ఆసక్తిలోనే ఉన్నది. వచన కవితా ప్రక్రియ ఒక నది వంటిది. అది ఎప్పుడూ ఒకేలా ఉండదు. మలుపులు తిరుగుతుంది, లోతు పెరుగుతుంది, ప్రవాహం మారుతుంది. కానీ నది ప్రవాహం ఆగిపోదు. మానవ భావాలు, ఆలోచనలు ఉన్నంతవరకు కవిత్వం రూపం మారుతూ, కొత్త కొత్త అర్థాలను పులుముకుంటూ పరిఢవిల్లుతూనే ఉంటుంది. నిన్నటి కవిత్వం మనకు పునాదిని ఇస్తే, నేటి కవిత్వం మనకు భవిష్యత్తును చూపిస్తుంది. కనుక వచన కవిత మరణించలేదు, అది తనను తాను ఆధునీకరించుకుంటూ నిరంతర చైతన్యంతో పయనిస్తున్నది. కొత్తతరం కవులు తమ సృజనాత్మకతతో కవిత్వానికి మరింత మెరుగులు దిద్దుతున్నంత కాలం, ఈ వచన కవితా యానం సాగుతూనే ఉంటుంది.

## గుంటూరు ఎస్పీని కలిసిన మామిళ్ళపల్లి మొక్కజొన్న రైతులు. పొన్నూరు ఎమ్మెల్యే ధుళ్ళిపాళ్ల నరేంద్ర అనుచరులు తమ పైన దాడి చేసి తమపైనే కేసు పెట్టారు తమకు న్యాయం చేయాలంటూ ఎస్పీకి వినతిపత్రం అందించిన మామిళ్ళపల్లి కి చెందిన మొక్కజొన్న రైతులు




గుంటూరు,**ఆంధ్రజననాడు,మే 11 :** రైతులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ధూళ్ళిపాళ్ల నరేంద్ర అనుచరులు మాపై దాడి చేసి మాపైనే అక్రమంగా కేసు పెట్టారు. మాకు రాజకీయాలకు సంబంధం లేదు. మేము పండించిన మొక్కజొన్న పంటను అంబటి మురళీకృష్ణవి అంటూ తెలుగుదేశం నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అంబటి మురళీకృష్ణ కు ఆ మొక్కజొన్న పంటకు ఎటువంటి సంబంధం లేదు. ధూళ్ళిపాళ్ల నరేంద్ర దుర్మార్గపు రాజకీయాలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ అధికారులు మా పొలాలకు సంబంధించిన రికార్డులు మొక్కజొన్న బస్తాలకు సంబంధించిన లెక్కలు అన్ని ఇచ్చాము. అయినా మేము పంట నిల్వ చేసుకున్న షెడ్డును ఎమ్మార్వో అన్యాయంగా సీజ్ చేశారు. దయచేసి మాపైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి మా మొక్కజొన్న పంటను మాకు ఇప్పించండి అని కోరిన రైతులు.

## ఏసీబీ కి చిక్కిన అనంతపురం మున్సిపల్ లక్ష్మీ నరసింహులు, జూనియర్ అసిస్టెంట్ సందీప్.

అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 11 :** ఎగ్జిబిషన్ కి పర్మిషన్ కోసం 25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన ఐజు, జూనియర్ అసిస్టెంట్. ఎగ్జిబిషన్ పర్మిషన్ కోసం 30 వేలు డిమాండ్ చేసిన ఐజు, జూనియర్ అసిస్టెంట్ లు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్న ఏసీబీ సిఐ హమీద్ ఖాన్, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధమ లక్ష్యం : జిల్లా ఎస్పీ పి. జగదీష్

**జిల్లా పోలీస్ కార్యక్రమంలో 150 పిటిషన్ల స్వీకరణ**

**అర్జీదారులకు ఇస్కాన్ సహకారంతో ఉచిత భోజన వసతి**




అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 11 :** ప్రజల సమస్యలను చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ పి. జగదీష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. జిల్లా ఎస్పీ తక్షణ ఆదేశాలు జారీ: ఈరోజు జరిగిన కార్యక్రమంలో మొత్తం 150 పిటిషన్లు నమోదయ్యాయి. ప్రతి పిటిషనర్ సమస్యను ఓపికగా విన్న ఎస్పీ గారు, వాటిని తక్షణమే పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఊ అర్జీదారులకు భోజన సదుపాయం : దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులు, వారి కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఇస్కాన్ సంస్థ సహకారంతో జిల్లా పోలీస్ యంత్రాంగం ఉచిత భోజన ఏర్పాట్లు చేసింది. సేవా దృక్పథం : మానవీయ కోణంలో పోలీసు అధికారులే స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించారు. పోలీసుల ఆతిథ్యం మరియు సమస్యల పట్ల వారి సానుకూల స్పందనపై ప్రజలు కృతజ్ఞతలు చాటుకున్నారు. అదీ ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ ఇబ్బందుల్లో చిక్కుకున్న ప్రయాణికులకు పోలీసుల తక్షణ సహాయం.

– నైట్ పెట్రోలింగ్లో మానవత్వంతో స్పందించిన శ్రీకాళహస్తి రూరల్ పోలీసులు.

– అభినందించిన జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్.




తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 11 :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వేళ నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, ఎన్హెచ్-71 జాతీయ రహదారిపై టైర్లు పేలిపోవడంతో రెండు వాహనాలు రహదారిపైనే నిలిచిపోయిన ఘటన పోలీసుల దృష్టికి వచ్చింది. వాహనాల్లో చిన్నపిల్లలు, మహిళలు ఉండటంతో వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్న పరిస్థితిని గమనించిన శ్రీకాళహస్తి రూరల్ సీఐ వెంటనే మానవత్వంతో స్పందించారు. పోలీసు సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని, ప్రయాణికులను ముందుగా సురక్షితంగా సర్వీస్ రోడ్డుకు తరలించారు. భయాందోళనలకు గురికాకుండా తక్షణ సహాయ చర్యలను చేపట్టారు. అనంతరం వాహనాలకు అవసరమైన మరమ్మతులు చేయించి, జాతీయ రహదారిపై నిలిచిపోయిన వాహనాలను తొలగించి ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి వేళ పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడుతున్న సమయంలో పోలీసులు చూపిన సేవాభావం ప్రయాణికులకు పెద్ద ఊరటనిచ్చింది. వారు కూడా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., నైట్ పెట్రోలింగ్ సమయంలో అప్రమత్తంగా వ్యవహరించి మానవత్వంతో సేవలందించిన శ్రీకాళహస్తి రూరల్ పోలీసు సిబ్బందిని అభినందించారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంటనే స్పందించి అండగా నిలవడం పోలీసు సేవల అసలు భావమని పేర్కొన్నారు. అలాగే, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా పోలీసు సేవలు అవసరమైనప్పుడు వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ప్రజలను కోరారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

## మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తో ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు పులికొండ యాదవ్ భేటీ.



గుత్తి ,**ఆంధ్రజననాడు,మే 11 :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్,ని వారి కార్యాలయంలో జిల్లా ఐటీడీపీ అధ్యక్షులు పులికొండ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ నెల 14, 15 తేదీలలో రాష్ట్ర విద్య మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ అనంతపురం జిల్లాలో నిర్వహించనున్న పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమాలపై చర్చించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు ఐటీడీపీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్న పుణ్యాన పేదలకు ఇళ్లు: కాకాణి




నెల్లూరు, **ఆంధ్రజననాడు,మే 11 :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మదేవం గ్రామంలో జగనన్న కాలనీని సందర్శించిన మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.కాకాణి గోవర్ధన్ రెడ్డి బాణాసంచా పేల్చుతూ,మేళ తాళాలతో గజమాలల తో మాజీ మంత్రి కాకాణికి ప్రతి గడపలో పూలు చల్లుతూ, ఆత్మీయ స్వాగతం పలికిన జగనన్న కాలనీ వాసులు. జగనన్న కాలనీలో నిర్మించిన గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్ల వివరాలను అడిగి తెలుసుకుని లబ్ధిదారులతో మమేకమై, కాలనీ నివాసితులతో ఆత్మీయంగా ముచ్చటించిన కాకాణి. ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకొని, ఇళ్లల్లో కాపురాలు ఉంటున్న కుటుంబాలు, తమకు ప్లాట్లు కేటాయించి, ఇళ్ళు నిర్మించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వం




తిరిగి వచ్చి ఉంటే తమకు రోడ్లు, సైడ్ కాలవలు లాంటి మౌలిక సదుపాయాలు కూడా పూర్తి చేసి ఉండే వారని, కూటమి ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. లక్షలాది రూపాయలు విలువైన ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళలు. తమకు సైడ్ డ్రైన్లు, సిమెంట్ రోడ్లు లేవని, వర్షం వస్తే ఇబ్బందులు పడుతున్నామని కాకాణి కి తెలిపిన జగనన్న కాలనీవాసులు. జగనన్న వచ్చి ఉంటే మౌలిక సదుపాయాలన్నీ పూర్తి అయ్యేవని, రాబోయే ఎన్నికల్లో గెలిచి జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన కాకాణి. దశాబ్దాలుగా ఇంటి స్థలం లేక అనేక అగచాట్లు పడుతున్న తమకు, ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్లు మంజూరు చేసి, ఇళ్ళు నిర్మించుకునే అవకాశం కల్పించడంతోపాటు , తన భార్య అనారోగ్యానికి గురై డయాలసిస్ చేయించుకునే పరిస్థితిలో తనకు పదివేల రూపాయల పెన్షన్ మంజూరు చేసి జగనన్న ఆదుకున్నాడని పేర్కొంటూ భావోద్వేగానికి గురైన మారు బోయిన సురేంద్ర దంపతులు. జగనన్న పుణ్యాన సొంత ఇళ్లు కట్టుకుని శ్రద్ధగా చదువుకుంటూ క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ తాను ఎనిమిది ప్రపంచ రికార్డులు స్కేటింగ్ పోటీలలో నెలకొల్పానని , తాను ఎంతో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లడానికి జగనన్నే కారణమంటూ కాకాణి కి తెలియజేసిన చిరంజీవి శ్రీజ. అనేక సంవత్సరాలుగా అద్దె ఇంట్లో కాపురం ఉంటూ అనేక అవస్థలు పడుతున్న తమకు ఇళ్ల ప్లాటు ఇవ్వడంతో పాటు ఇళ్లు మంజూరు చేయడంతో చక్కని ఇళ్లు కట్టుకుని ఇద్దరు పిల్లలతో సంతోషంగా ఉంటున్నామని, సంతోషాన్ని వ్యక్తం చేసిన టైల్స్ మేస్త్రి మస్తాన్ దంపతులు. బ్రహ్మదేవం సచివాలయం దగ్గర తమ గిరిజనులకు లేఅవుట్ వేసి, ప్లాట్లు పంపిణీ చేసిన స్థలాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ నాయకులు లాగేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నారని, తమ ప్లాట్లు తమకు ఇచ్చి, ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కాకాణికి వినతి పత్రం సమర్పించిన గిరిజనులు. గిరిజనుల ఇళ్లు అర్ధాంతరంగా ఆపివేశారని, స్థానిక నాయకుడు మస్తాన్ ఇళ్ళు కట్టడానికి వీలులేదని తెలుగుదేశం పార్టీ నాయకులు హుకుం జారీ చేయడంతో తమ ఇళ్ళు అర్ధాంతరంగా ఆగిపోయి అనేక ఇబ్బందులు పడుతున్నామని, జగనన్న హయాంలో ప్లాట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా అడ్డుకుంటున్న తమకు న్యాయం చేయాలని కాకాణి కి గిరిజనుల వేడుకోలు. పర్యటన పొడవునా సామాన్య ప్రజలతో కలిసి నడుస్తూ, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న కాకాణి. లబ్ధిదారులు తమకు గూడు కల్పించినందుకు జగనన్నకు కాకాణి కి కృతజ్ఞతలు తెలపగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని హామీ ఇచ్చిన కాకాణి. పదవ తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో అత్యుత్తమ మార్కులు (587) సాధించిన బ్రహ్మదేవం గ్రామానికి చెందిన విద్యార్థిని కాళంగి లక్ష్మీ శ్రావ్యను శాలువా కప్పి, మెమొంటో (జ్ఞాపిక) అందజేసి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించిన కాకాణి

కాకాణి మాట్లాడుతూ..

పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా జగన్ మోహన్ రెడ్డి గారు పనిచేశారు

### ఆంధ్ర రాష్ట్రంలో నిర్మించిన జగనన్న కాలనీలు రాష్ట్ర అభివృద్ధికి నిదర్శనం

వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇళ్ల పట్టాల పంపిణీ, మరియు ఇళ్ళ నిర్మాణ కార్యక్రమాలు జరిగాయి కూటమి పాలకుల నిర్లక్ష్యం కారణంగా జగనన్న కాలనీలో ఇళ్ళ నిర్మాణాలు ఆగిపోయాయి, మౌలిక వసతులు కుంటుపడ్డాయి సోమిరెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి నియోజకవర్గం లో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు జరగకుండా ఆపివేశారు జగన్ గారి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్లు ఉండాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగింది ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్న చోట లేఅవుట్లు వేసి ఇచ్చాము , భూమి లేని చోట్ల కోట్లాది రూపాయల వెచ్చించి , ప్రైవేట్ వ్యక్తుల నుంచి భూములను కొనుగోలు చేసి మరీ పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాం బ్రహ్మదేవం ప్రాంతంలో ఇళ్ల పట్టాల సమస్య సుమారు 24 ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదు 2002లో అప్పటి మండల పరిషత్ అధ్యక్షులు దివంగత మెట్టా చంద్రశేఖర్ రెడ్డి గారు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రయత్నిస్తే, అప్పటి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అడ్డుకున్నాడు 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సోమిరెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ, ఈ ప్రాంత పేదల ఇళ్ల పట్టాల గురించి పట్టించుకోలేదు రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను జగన్ గారి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరించి, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇచ్చాం టీడీపీ నాయకులు పేదల సొంతింటి కలను అడ్డంకులు సృష్టించి అపహాస్యం చేస్తున్నారు దాదాపు 24 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత పేదలకు దక్కిన ఇళ్ల స్థలాల విషయంలో ప్రస్తుత పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి దాదాపు 4 ఎకరాల 57 సెంట్ల ప్రభుత్వ భూమిలో నుడా తరహాలో అధునాతనంగా 137 ప్లాట్లతో లేఅవుట్ వేసి పేదలకు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. జగనన్న కాలనీలో ఒక్కొక్కరికి 9 అంకణాల స్థలం కేటాయించగా, దాదాపు 74 ఇళ్ల నిర్మాణం ప్రారంభమైంది. ఇందులో 54 ఇళ్లలో ఇప్పటికే ప్రజలు నివసిస్తుండగా, మరో 20 ఇళ్లు పూర్తి కావాల్సి ఉంది. జగనన్న లేఅవుట్‌లో ఎస్టీలకు 36 ప్లాట్లు కేటాయించాము. చెట్ల కింద, కాలువ గట్లపై నివసించే వారి బతుకులు మారాలని ఈ నిర్ణయం తీసుకున్నాము. ప్రభుత్వం ఇచ్చే నిధులకు అదనంగా, సర్వేపల్లి నియోజకవర్గంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారికి జూ= నిధుల ద్వారా రూ. 15,000 చొప్పున అదనపు సాయం అందించి, ఇళ్లు నిర్మించే బాధ్యతను స్థానిక నాయకుడు మస్తాన్ కు అప్పగించాం టీడీపీ నాయకుల నిర్లక్ష్యం వల్ల బేస్మెంట్ లెవెల్, స్లాబ్ లెవెల్ వరకు వచ్చిన అనేక గిరిజనుల ఇళ్ల నిర్మాణం ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిపోయింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలు, ముఖ్యంగా ఎస్టీ (గిరిజన) సామాజిక వర్గానికి చెందిన వారిపై కక్షసాధింపు చర్యలకు దిగుతోంది బ్రహ్మదేవం గ్రామంలో మరొక జగనన్న కాలనీలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను తెలుగుదేశం పార్టీ నాయకులు దౌర్జన్యంగా ఆక్రమించుకుని, వ్యవసాయం చేస్తున్నారు బ్రహ్మదేవంలో ప్రస్తుతం మనం ఉన్న జగనన్న కాలనీ కృష్ణపట్నం పోర్టు రహదారికి ఆనుకుని ఉన్న అత్యంత ఖరీదైన భూములలో పేదలకు లేఅవుట్ వేసి ప్లాట్లు ఇచ్చాం ఒక్కో అంకణం రూ. 1.50 లక్షల పలుకుతున్న భూమిని, దాదాపు రూ. 13 నుండి 15 లక్షల విలువ చేసే ఆస్తిని పేదలకు ఉచితంగా పట్టాల రూపంలో అందించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి గారిదే జగనన్న కాలనీలో ఇళ్ళు పూర్తి చేయకుండా టీడీపీ నాయకులు అడ్డుకొని, ఇబ్బందులు పెట్టడం అన్యాయం పేదల ఆత్మగౌరవ ప్రతీకలైన ఈ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి, మిగిలిన లబ్ధిదారులకు అప్పగించాలని కూటమి నాయకులను డిమాండ్ చేస్తున్నా సోమిరెడ్డి కేవలం మాటలతోనే తాను పేదల పక్షపాతినని చెప్పుకుంటాడు కానీ ఆచరణలో వారికి ఇళ్లు కట్టించి ఇచ్చింది జగనన్న హయాంలో వైయస్ఆర్ సీపీ ప్రభుత్వమే పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గాలి , లేనిపక్షంలో ప్రజల తరపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం అధికారం ఉన్నా,ప్రతిపక్షంలో ఉన్నా పేదలకు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తాం.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారంలో అలసత్వం ఉండరాదు

**ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో మరింత పురోగతి తీసుకురావాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**




అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 11 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 494 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. సకాలంలో గడువులోపు అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతిరోజు అర్జీలను మానిటర్ చేయాలని, అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచరాదని, పెండింగ్ ఉన్న అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలోని ఆయా శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కు సంబంధించి పనితీరు మరింత మెరుగు పడాలన్నారు. గత మార్చి, ఏప్రిల్ కు సంబంధించి జిల్లా ఫైర్ అధికారి, ఐసిడిఎస్, సివిల్ సప్లయిస్, పెన్షన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, మైనార్టీ, కాలేజ్ ఎడ్యుకేషన్, హౌసింగ్, డిఎస్ఓ, జిఎస్డబ్ల్యుఎస్, డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఓ, తదితర శాఖల పరిధిలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో పాజిటివ్ శాతం పడిపోయిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో తక్కువ ఉండడానికి వీలు లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్జీదారుడికి ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారో ఫోన్ చేసి తెలపాలన్నారు. నెగిటివ్ శాతాన్ని తగ్గించి పాజిటివ్ శాతం మరింత మెరుగుపడేలా చూడాలని, పాజిటివ్ శాతం 80 – 90 శాతానికి తక్కువ కాకుండా చూడాలన్నారు. ఆయా శాఖల్లో ఎక్కడెక్కడ నెగిటివ్ సమాచారం వస్తుందో అక్కడ వారంలో హెచ్ఓడిల స్థాయిలో అధికారులు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. ఏ అంశంలో నెగిటివిటీ వస్తుందో పరిశీలించాలని, పాజిటివ్ శాతంలో వెనుకబడిన అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని మరింత పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, డిసిఓ అరుణకుమారి, డిపిఓ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 11 :** జిల్లాలో ఈనెల 21 నుండి జూన్ 4 వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15289 మంది కాగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 89 98 మంది దాకా పరీక్షలు వ్రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 45 పరీక్ష కేంద్రాలలో 45 మంది సూపర్వైజర్లు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ లు, 4 సి ట్టింగ్స్ స్క్వాడ్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని దీనికి సంబంధించి పరీక్షలు సజావుగా జరిగే విధంగా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు 1 గంట ముందు ఆయా పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని సూచించారు. ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ పరీక్షలు జూన్ 5 న ఉదయం 10:00 నుండి 1 గంట వరకు జరుగుతాయని, పర్యావరణ విద్య జూన్ 6 న ఉదయం 10 గంటల నుండి1గంట వరకు నిర్వహిస్తారన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 7 న ప్రారంభమై 11వరకు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో నిర్వహించడం జరుగుతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకుని రా వద్దని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అనుమతించబడవని ఆయా పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్షల సమయాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా సాగించాలని, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం వైద్య సిబ్బంది తో మెడికల్ కిట్స్ , ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఏర్పాటు చేయాలని, అలాగే ఆయా పరీక్ష కేంద్రాల్లో తాగునీటి వసతి, తగినంత గాలి , అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు సమయంలో ఆ ప్రాంతంలో మూడు గంటల పాటు కచ్చితంగా జిరాక్స్ షాపులు మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేబర్ అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలు మరియు జవాబు పత్రాలను పూర్తి భద్రతతో ఎస్కార్ట్ ద్వారా తరలించాలని ఈ విషయంలో పోస్టల్ అధికారులు కూడా జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ మరియు పంచాయతీ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద సంబంధిత శాఖ అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఏపీఎస్ఆర్టీసీ శాఖ ఆధ్వర్యంలో ఆయా రూట్లలో పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు ఇబ్బంది పడకుండా ప్రణాళిక బద్ధంగా అవసరమైన మేరకు గ్రామీణ ప్రాంతాల కు బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు, విద్యా, పోస్టల్ సమాచార శాఖ లు సమన్వయంతో నిర్దేశించిన పనుల విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డి ఆర్ ఓ మా లోల,ఇంటర్ మీడి యట్ ఆర్ ఐ ఓ వెంకట రమణ నాయక్, డి ఈ ఓ ప్రసాద్ బాబు, ఇన్చార్జ్ డిఎంహెచ్ఓ డా.శ్రీనివాస రెడ్డి , ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి, డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఇ శేషాద్రి, అసిస్టెంట్ పోస్టల్ అధికారి నూరుల్లా, డి ఈ సి సభ్యులు కృష్ణ మూర్తి, సలాబాయి, వెంకట స్వామి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో మృతి చెందిన ఎర్ర గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో తెలుగుదేశం కార్యకర్త ఎర్రగోపాల్ నాయక్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు పరామర్శించారు. ఎర్ర గోపాల్ మృతి అత్యంత బాధాకరమని ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కన్వీనర్ బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ,అంబులెన్స్ రమేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేల సంవత్సరాల అసమానతలు

## రూపుమాపిన సామాజిక ఉద్యమ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## బీసీ వి న్యాయవాది హైకోర్టు శివరామకృష్ణ.





పెనుకొండ/పావగడ :)తుమకూరు జిల్లా పావగడ తాలూకా పెల్లిజీవి గ్రామంలో అంబేద్కర్ జయంతి పండుగ కార్యక్రమాన్ని మహిళలు జ్యోతులు మోస్తూ అంగరంగ వైభవంగా నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. పెల్లి జీవి గ్రామస్తులు ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది హైకోర్టు ,బహుజన చైతన్య వేదిక శివరామకృష్ణ మాట్లాడుతూ వేల సంవత్సరాల నుంచి వివక్షత ఎదుర్కొన్న దళిత జాతిని అనేక అసమానతలు నుండి కాపాడి ,బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాటాలు ఉద్యమాలు ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసి బహుజన లను చైతన్యవంతులు చేసి రాజ్యాంగం అనే చట్టం ద్వారా అనేక హక్కుల అవకాశాలు కల్పించి, సమాన హక్కులు సామాజిక న్యాయం ద్వారా సామాజిక మార్పులు సాధించి విద్యా ఉద్యోగ రంగాలలో బహుజనుల అభివృద్ధికై పాటుపడి పారిశ్రామిక రాజకీయ రంగాలలో ముందడుగు వేస్తేనే దళితులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని అదేవిధంగా మహనీయుడు డాక్టర్ బావ అంబేద్కర్ విద్య ద్వారానే విశ్వమేధావి అయినాడు కావున ప్రతి ఒక్కరూ వారి పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ఆలోచించాలని అంబేద్కర్ జయంతి పండుగ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నారాయణ రామాంజనేయులు పెల్లి జీవి గ్రామస్తులకు శివరామకృష్ణ ధన్యవాదాలు తెలియజేసినాడు ఈ కార్యక్రమంలో చైతన్య వేదిక గౌరవ అధ్యక్షుడు రుద్దం బాబు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రవికుమార్, గౌరవ సలహాదారుడు డివిఎంసి మెంబర్ బిసిగానపల్లి రామాంజినప్ప, రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, గౌరవ సభ్యులు చల్లపల్లి తిప్పన్న, మునిమడుగు మూర్తి ,హర, గౌరాప్పల్లి సురేష్ నరేష్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను చట్టపరిధిలో

# విచారించి న్యాయం చేస్తాం..

## సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్





పుట్టపర్తి :ఫిర్యాదులను చట్టపరిధిలో విచారించి తక్షణమే బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 61,పిటీషన్లు.. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, స్వయంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఫిర్యాదులను పరిశీలించి చట్ట పరిధిలో న్యాయం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తమ సమస్యలను తెలియజేయడానికి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ వారి సమస్యలను ఓపికగా విన్నారు. వారి ఇబ్బందులను తెలుసుకుని, వెంటనే పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించి న్యాయం జరిగేలా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో కుటుంబ కలహాలు , భూ సమస్యలు, సైబర్ మోసాలు , వంటి వాటికి సంబంధించి 61,ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు , సిఐలు బొజ్జప్ప,లక్ష్మీ కాంత్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## అంగవైకల్యాన్ని జయించి ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ ప్రశంసలు



పుట్టపర్తి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపీ సమగ్ర శిక్ష అమరావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వెంచర్ స్పోర్ట్స్ కార్యక్రమంలో భాగంగా అంగవైకల్యం కలిగిన విద్యార్థులు మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను అధిరోహించి అరుదైన ఘనత సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 25 మంది విద్యార్థుల బృందం ఏప్రిల్ 25న 5364 మీటర్ల ఎత్తులోని ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌కు చేరుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ బృందంలో విజేతగా నిలిచిన శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలానికి చెందిన విద్యార్థి పసల ప్రసాద్‌ను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థికి శాలువా కప్పి సత్కరించిన కలెక్టర్.. శారీరక లోపాలను అధిగమించి పసల ప్రసాద్ సాధించిన ఈ విజయం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి క్రిష్టప్ప, స్పోర్ట్స్ కన్సల్టెంట్ కడపల శంకర్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్పీ పుల్లన్న మరియు సమగ్ర శిక్షా సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహాయం మరువలేనిది

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు



మార్కాపురం : జిల్లా గిద్దలూరు పట్టణంలో శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమమునందు ప్రతి సోమవారం భోజనం ఏర్పాటు చేయడం అందరికి తెలిసిన విషయమే ఈ సోమవారం మల్లు వెంకట్రామిరెడ్డి ధర్మపతి పద్మావతి మనవడు రిషికేశవరెడ్డి లు మళ్ళు పక్కిరారెడ్డి జ్ఞాపకార్థం 6500 భోజనము ఏర్పాటుకు అందించారు ఆశ్రమం దగ్గర భోజనం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని దాత వెంకటరామిరెడ్డి వారి ధర్మపత్ని పద్మావతులు తెలిపారు దాతలకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం తరపున ఘనంగా పూలమాలతో శాలువాతో కాశినాయన ఫోటో అందించి సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు పాలుగుళ్ల కాశిరెడ్డి విశ్రాంత సూపర్నెంటు వడ్డీ వీరారెడ్డి విశ్రాంత లెక్చరర్ లింగారెడ్డి విస్రాంత ఆర్మీ కాశినాయన ప్రియ శిష్యురాలు ముక్కంటి నరసమ్మ టీ కొట్టు నారాయణమ్మ కావ్య కాశినాయన భక్తులు పాల్గొన్నారు...

# అనంతపురం ప్రజలకు శుభవార్త: గుంతకల్లు - మార్కాపూర్ రోడ్ మధ్య నూతన పాసింజర్ రైలు ప్రారంభం

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కృషికి ఫలితం గుంతకల్లుమార్కాపూర్ రైలు మంజూరు

## మే 12వ తేదీన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా రైలు ప్రారంభోత్సవం

## ప్రజల చిరకాల కోరిక నెరవేర్చిన కేంద్ర రైల్వే శాఖకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎంపీ అంబికా..




అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 11 :** అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ, కేంద్ర రైల్వే శాఖ గుంతకల్లు మరియు మార్కాపూర్ రోడ్ స్టేషన్ల మధ్య నూతన రోజువారీ పాసింజర్ రైలు (నెం. 57407/57408) మంజూరు చేసింది. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మరియు నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి నిరంతర కృషి ఫలితంగా నేడు ఈ రైలు మంజూరైనది. ఈ సందర్భంగా ఆయన కేంద్ర రైల్వే శాఖకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన రైలు సేవలను మే 12న ఈ రైలును గుంతకల్లు రైల్వే స్టేషన్ లో ఈ రైలు సేవలను ఎంపీ అంబికా జెండా ఊపి ప్రారంభిం చనున్నారు. మే 13 నుండి మార్కాపూర్ రోడ్ నుండి, మే 14 నుండి గుంతకల్లు నుండి ఈ రైలు రెగ్యులర్ సర్వీసులు ప్రతిరోజూ అందుబాటులోకి రానున్నాయి. రైలు నెం. 57407 (గుంతకల్లు – మార్కాపూర్ రోడ్): ప్రతిరోజూ సాయంత్రం 5:30 గంటలకు గుంతకల్లులో బయలుదేరి, రాత్రి 11:30 గంటలకు మార్కాపూర్ రోడ్ చేరుకుంటుంది. రైలు నెం. 57408 (మార్కాపూర్ రోడ్ – గుంతకల్లు): ప్రతిరోజూ తెల్లవారుజామున 04:30 గంటలకు మార్కాపూర్ రోడ్‌లో బయలుదేరి, ఉదయం 10:30 గంటలకు గుంతకల్లు చేరుకుంటుంది. "మన ప్రాంత ప్రయాణికుల సౌకర్యార్థం, ముఖ్యంగా నంద్యాల మరియు మార్కాపూర్ వెళ్లే సామాన్య ప్రజల కోసం ఈ రైలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. రైల్వే అధికారులతో మరియు కేంద్ర మంత్రులతో నిరంతరం సంప్రదింపులు జరిపి ఈ సర్వీసును సాధించుకోవడం సంతోషంగా ఉంది. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం" అని ఎంపీ అంబికా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి, మన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గారికి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న గారికి మరియు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ఎంపీ అంబికా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రయాణికులందరూ ఈ నూతన రైలు సేవలను వినియోగించుకోవాలని కోరడమైనది.

# విద్యా హక్కు చట్టాలకు తూట్లు పొడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి.

## మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ రావును సస్పెండ్ చేయాలి.

## పి డి ఎస్ యు , ఏవీస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏవో సార్ కు వినతి పత్రం.







గుత్తి **ఆంధ్రజననాడు,మే 11 :** గుంతకల్:- ఈరోజు గుంతకల్ పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు, ఆంధ్ర విద్యార్థి ఏవీఎస్, ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ అధికారి ఆర్డీఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఏవోసార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ ఏ.వి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ వసీం మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో అనేక ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల ప్రారంభం కాకమునుపే అనేక చోట్ల అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు, అంతేకాకుండా అడ్మిషన్ల కొరకు పెద్ద ఎత్తున విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్న సందర్భం కూడా ఉందని, అంతేకాకుండా విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో 25% సీట్లు పేదలకు కేటాయించాలని ఉన్నప్పటికీ ఏ ప్రైవేట్ స్కూల్లో ఈ నిబంధనను అమలు పరచడం లేదన్నారు. అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యాపుస్తకాలను అమ్మ రాదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘిస్తూ ప్రైవేట్ కళాశాలలో పెద్ద ఎత్తున పాఠ్య పుస్తకాలను భద్రపరిచి పుస్తకాలను అధికరేట్లకు విద్యార్థులకు అమ్ముతూ విద్యార్థి తల్లిదండ్రుల నుండి అడ్మిషన్ల రూపంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి డబ్బులు దండుకుంటున్న మండల విద్యాశాఖ అధికారులు మాత్రం తనకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు, అంతేకాకుండా గుంతకల్లు విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న ఏ ప్రైవేట్ విద్యాసంస్థలలో తనిఖీ చేసిన సందర్భాలు లేవని, ప్రతి కళాశాలలోనూ విద్యాహక్కు చట్టాలకు విరుద్ధంగా(బిల్డింగ్,ఫైర్, శానిటేషన్, ఆట స్థలం) ఎలాంటి నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్న కూడా అలాంటి కళాశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తున్న మండల విద్యాశాఖ అధికారి మస్త్రానావు మస్తాన్ రావును వెంటనే సస్పెండ్ చేయాలని, అదేవిధంగా జిల్లాలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఒక నూతన కమిటీని నియమించి.ఈ కమిటీ ద్వారా ప్రతి స్కూల్లో విద్యా హక్కు చట్టాలకు అనుగుణంగా వ్యవహరించే విధంగా ఆ నియంత్రణ కమిటీ పనిచేయాలనీ , ఏఏ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తాయో ఆ సంస్థలకు ప్రభుత్వ గుర్తింపు రద్దుచేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఆ కమిటీ నిర్వహణ బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థి సంఘాలగా మేము డిమాండ్ చేస్తున్నాయి. అదేవిధంగా ఇప్పటివరకు ఎలాంటి ప్రైవేట్,కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా ప్రైవేటు విద్యాసంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేసే విధంగా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యుడు బి.రాజేష్ పి డి ఎస్ యు నాయకులు సాయి, కమల్, ప్రభాస్, సందీప్, రోహిత్, గౌతమ్, ఇర్ఫాన్, సంతోష్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

## అక్రమ లేఔట్ లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు.



హిందూపురం లేపాక్షి : హిందూపురం నియోజకవర్గం పరిధిలోని చిలమత్తూరు మండలం, లేపాక్షి మండలం, హిందూపురం మండల వ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్ లు వెలుస్తున్నాయని హిందూపురం రియల్ ఎస్టేటర్ల సంఘం అధ్యక్షుడు రియాజూల్లా జిల్లాలో సోమవారం నిర్వహించే ఫిర్యాదుల దినోత్సవంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మరి ముఖ్యంగా లేపాక్షి పంచాయతీలా అక్రమ లేఔట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఇటు రెవెన్యూ అధికారులుగానీ పంచాయతీ అధికారులుగానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కలెక్టర్ దొరైనా చర్యలు తీసుకోవాలని రియాజులా ఫిర్యాదు చేయడం జరిగింది. లేపాక్షి పంచాయతీలోని కస్తూరి భాయి పాఠశాల సమీపంలో సర్వ్ నెంబర్ 471 లో 13 ఎకరాలలో అక్రమ లేఔట్ వేశారని, మిగులు ఓపెన్ ప్లేస్ భూములను పంచాయతీ అధికారుల సమక్షంలో అమ్ముకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నాడు.లేపాక్షి పొలం సర్వేనెంబర్379- 2, 3 లెటర్ పైకి 5-16 సెంట్లుకు గాను ఓపెన్ ప్లేస్ కొద్దిగా వదిలేసీ మిగిలిన భూమిని లేఔట్ లుగా వేసుకొని అమ్ముకుంటున్నారని ఫిర్యాదుల పేర్కొన్నాడు. లేపాక్షి పొలం సర్వే నెంబర్ 211 పైకి 1, 75 సెంట్లు భూమిలో లేఔట్లు వేయడం జరిగింది అందులో ఓపెన్ ప్లేస్ వదలకుండా 15 అడుగుల నుండి 20 అడుగులు రోడ్లు వేసి చేతులు దులుపుకున్నారు, లేపాక్షి పొలం సర్వేనెంబర్ 384 పైకి 4ఎకరాములు లేఅవుట్ వేసినారు అందులో ఓపెన్ ప్లేస్ లేదు. లేపాక్షి పొలం సర్వే నంబర్ 453-5 లెటర్ పైకి 90 సెంట్లు భూమిలో లేఅవుట్ వేసినారు ఓపెన్ ప్లేస్ లేదు ఇలాంటి అక్రమ లేఔట్ ల పై వారిపై చర్యలు తీసుకోవడం లో అధికారులు మీన మేషాలు లెక్కిస్తున్నారు. ఏదేమైనప్పటికీ ఈ విషయంపై కలెక్టర్ దొర స్పందించి చర్యలు తీసుకోవాలని లేపాక్షి ప్రజలు, అఖిల పక్షం నాయకులు కోరుతున్నారు .



## రఘు మేడ్జ్ పాఠశాల పై విద్యాశాఖ కమిషనర్ కు వినతి

### అసత్య ప్రచారాలు చేస్తున్నటువంటి రఘు మేడ్జ్ పాఠశాల గుర్తింపు రద్దు చేయండి

### పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర



విజయవాడ/ధర్మవరం : లోని విద్యాశాఖ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ తమీం అన్సరియా కు పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పడుతున్నటువంటి రఘు మేడ్జ్ పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధర్మవరం పట్టణంలో మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు చేపడుతున్నారు విద్యాశాఖ కార్యాలయాల నుంచి రఘు మేడ్జ్ హై స్కూల్ పాఠశాల మాత్రమే పర్మిషన్ వచ్చినది కానీ ఆ యొక్క పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ అనే చెప్పి సైనిక్ స్కూల్, నవోదయ, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, ఐఐటి, జేఈఈ, నీట్ ఒలంపియాడ్ వంటి పేర్లతో రంగురంగుల కరపత్రాలతో ఇతర స్కూల్లో చదివినటువంటి విద్యార్థుల యొక్క మార్కులు కరపత్రంలో వేసుకొని అడ్మిషన్లను ప్రారంభిస్తున్నారు కావున ఆ పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు కోరడం జరిగింది స్పందించిన కమిషనర్ కు ఆ పాఠశాల పైన చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది.

## రహదారి వనం మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పుట్టపర్తి : పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం భారీ ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. గణేష్ సర్కిల్ నుండి ఫైర్ స్టేషన్ వరకు ఉన్న రహదారి వనం (=ఖ్రఁంఱఅవ ూశ్రీఖఅ్ఖఱశీఅ) మార్గంలో సుమారు 330 మొక్కలను ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు విద్యార్థులు కలిసి నాటారు.కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పాత్ర కీలకమని, జిల్లా వ్యాప్తంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ పుట్టపర్తిని హరిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ చక్రపాని, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి, వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటారు. రహదారి పొడవునా పచ్చదనం వెల్లివిరిసేలా అటవీశాఖ తీసుకున్న ఈ చొరవను స్థానికులు అభినందించారు.

## స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధికారులతో డెడికేటెడ్ కమిషన్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది

పుట్టపర్తి : శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గల పీజీఆర్ఎస్ హాల్ నందు సోమవారం మధ్యాహ్నం డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, గారి ఆధ్వర్యంలో కీలక సమావేశ ర్వహించబడింది. మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ అధికారులతో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై సమీక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు, రిజర్వేషన్ల ఖరారులో పాటించాల్సిన నిబంధనలపై సుదీర్ఘంగా చర్చించారు.జిల్లాలో అర్బన్ ఫ్రేమ్ సర్వే (ఖఫీూ) పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సర్వేలు మరియు గణాంకాల సేకరణలో పారదర్శకత పాటించాలని, రిజర్వేషన్ల ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.సమీక్షా సమావేశం అనంతరం, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు కమిషన్ చైర్మన్ ను కలిశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి తమ అభ్యంతరాలను, సూచనలను వినతిపత్రాల రూపంలో చైర్మన్ శ్రీ రాజీవ్ రంజన్ మిశ్రా గారికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఆర్డీవో సువర్ణ , సీపీఓ విజయ్ కుమార్ , డీపీఓ సమత, మున్సిపల్ కమిషనర్లు, జెడ్పీ సీఈఓ, డీఎల్డీఓలు, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఎస్జీఎస్‌డబ్ల్యూ కోఆర్డినేటర్, డీబీసీడబ్ల్యూఓ మరియు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు విస్తృమైన తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగా తిరుమలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహణ.

- నందకం గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయి స్పెషల్ డ్రైవ్.
- అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, సంచులపై క్షుణ్ణ తనిఖీలు.
- తిరుమలలో భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల అప్రమత్త చర్యలు.







తిరుపతి, **ఆంధ్రజననాడు,మే 11 :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., గారి ఆదేశాల మేరకు తిరుమల ప్రాంతంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసే క్రమంలో ఈరోజు నందకం గెస్ట్ హౌస్ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలు పరిశీలించడంతో పాటు, వాహనాలు, సంచులు మరియు ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా చర్యలు చేపట్టారు. తిరుమలలో ప్రతిరోజూ అధిక సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల భాగంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల పోలీసులు ఇన్స్పెక్టర్ పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని, విధులను సమర్థవంతంగా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని తిరుపతి జిల్లా పోలీసులు తెలిపారు

## గుత్తిలో జిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ 6వ రోజు



గుత్తి **ఆంధ్రజననాడు,మే 11 :** గుత్తి పట్టణంలో ఎం ఎస్ ఫుట్బాల్ గ్రౌండ్ నందు జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో 6వ రోజు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ప్రతిరోజు నాలుగు మ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. 6వ రోజు జరిగిన 1వ మ్యాచ్ నేటి పిడుగు వార్త వారియర్స్ వర్సెస్ కెఎంఎస్ వర్సెస్ మధ్య పోటీలు జరిగాయి. ఈ పోటీలో నేటి పిడుగు వార్త విజయం సాధించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు బొద్దుల రవి, ఆర్.బి శశిధర్,వెంకట్, బోయ బాలకృష్ణ, హెచ్ఎం జిలాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు గుడ్‌న్యూస్ ఇక టోల్ గేట్ వద్ద ఆగే పనిలేదు రయ్ అంటూ దూసుకెళ్లడమే!




వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై టోల్ గేట్‌ల వద్ద ఆగే పనిలేకుండా వాహనం నెంబర్ ఆధారంగానే టోల్‌ను కట్‌చేసుకునే కొత్త విధానాన్ని తీసుకురాబోతుంది. 2027 నాటికి దేశవ్యాప్తంగా అన్ని ఫిజికల్ టోల్ ప్లాజాలను తొలగించి, నూతన శాటిలైట్ ఆధారిత ఆటోమేటిక్ టోలింగ్ వ్యవస్థను అమలు చేయనున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2026 చివరి నాటికి దేశంలోని ఫిజికల్ టోల్ ప్లాజాలన్నింటినీ తొలగించనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఇకపై వాహనదారులు టోల్ గేట్ల వద్ద ఆగాల్సిన అవసరం లేకుండా, గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నా ఆటోమేటిక్‌గా టోల్ వసూలు చేసే సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నూతన వ్యవస్థ మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో శాటిలైట్ ఆధారిత టోలింగ్ విధానంపై ఆధారపడి ఉంటుంది. హైవేలపై ఏర్పాటు చేసే హై-స్పీడ్ కెమెరాలు, సెన్సార్లు వాహనాల నంబర్ ప్లేట్లను గుర్తించి, వాహనం ప్రయాణించిన కిలోమీటర్ల ఆధారంగానే టోల్ మొత్తాన్ని ఫాస్టాగ్ లేదా లింక్డ్ బ్యాంక్ ఖాతాల నుంచి కట్ చేస్తాయి. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవ్వడమే కాకుండా, ఇంధన ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల వద్ద నిర్ణీత దూరం ప్రయాణించకపోయినా పూర్తి టోల్ చెల్లించాల్సి వస్తోంది. కానీ కొత్త విధానంలో పే యాజ్ యూ గో మోడల్ అమలు కానుంది. అంటే మీరు ప్రయాణించిన ప్రతి కిలోమీటరుకు మాత్రమే ఛార్జీ పడుతుంది. దీనివల్ల గతంలో రూ. 150 చెల్లించిన చోట, ప్రయాణ దూరాన్ని బట్టి కేవలం రూ. 15 మాత్రమే పడే అవకాశం ఉందని గడ్కరీ పేర్కొన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 85 ప్రాంతాల్లో ఈ ప్రయోగాత్మక పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ టెక్నాలజీ వల్ల ఏటా దాదాపు రూ. 1,500 కోట్ల విలువైన ఇంధనం ఆదా అవుతుందని, అదే సమయంలో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ. 6,000 కోట్ల వరకు పెరుగుతుందని అంచనా. అంతేకాకుండా, టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, లాజిస్టిక్స్ సామర్థ్యం పెరుగుతుంది. 2027 నాటికి భారతీయ రహదారులు అమెరికా, యూరప్ ప్రమాణాలకు ధీటుగా మారుతాయని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

## పీఎం కిసాన్ నుంచి మీ పేరును తొలగించారా? వాయిదా రాలేదా? ఇలా చెక్ చేసుకోండి!




ప్రస్తుతం లక్షలాది మంది రైతులు పీఎం కిసాన్ యోజన 23వ విడత కోసం ఎదురుచూస్తున్నారు. అంతకుముందు పీఎం కిసాన్ యోజన 22వ విడతను మార్చి 13న విడుదల చేశారు. ఈ విడత ద్వారా, దేశవ్యాప్తంగా 93.2 మిలియన్లకు పైగా రైతుల ఖాతాలకు.. పీఎం కిసాన్ యోజన 23వ విడత కోసం ఎదురుచూస్తున్న చాలా మంది రైతులు, తమ పేర్లను జాబితా నుండి తొలగించారేమోనని ఆందోళన చెందుతున్నారు. మీరు కూడా పీఎం కిసాన్ యోజన లబ్ధిదారులై ఉండి, మీ పేరు తొలగించారేమోనని ఆందోళన చెందుతుంటే, మీరు తాజా స్టేటస్‌ను తనిఖీ చేసుకోవచ్చు. తాజా స్థితిని తనిఖీ చేయడం ద్వారా మీరు ఇప్పటివరకు అందుకున్న వాయిదాల గురించిన సమాచారం మీకు లభిస్తుంది. మీ చెల్లింపు, వఖ్జ స్థితి గురించిన సమాచారం కూడా మీకు లభిస్తుంది.

### స్టేటస్‌ను తనిఖీ చేయండి:

ప్రస్తుతం లక్షలాది మంది రైతులు పీఎం కిసాన్ యోజన 23వ విడత కోసం ఎదురుచూస్తున్నారు. అంతకుముందు పీఎం కిసాన్ యోజన 22వ విడతను మార్చి 13న విడుదల చేశారు. ఈ విడత ద్వారా, దేశవ్యాప్తంగా 93.2 మిలియన్లకు పైగా రైతుల ఖాతాలకు డీబీటీ పద్ధతిలో రూ.18,640 కోట్లకు పైగా మొత్తాన్ని నేరుగా బదిలీ చేశారు. మీ పేరు పీఎం కిసాన్ యోజన జాబితా నుండి తొలగించారేమోనని టెన్షన్ పడుతుంటే ఇలా చెక్ చేసుకోండి.

పీఎం కిసాన్ యోజన స్థితిని తనిఖీ చేయడానికి, మీరు ముందుగా అధికారిక వెబ్‌సైట్ https://pmkisan.gov.in/ ని సందర్శించాలి.

హోమ్ పేజీకి కుడి వైపున, మీకు 'మీ స్టేటస్‌ని తెలుసుకోండి' అనే ఎంపిక కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయండి.

మీరు 'మీ స్థితిని తెలుసుకోండి'పై క్లిక్ చేయగానే, మీ ముందు ఒక కొత్త పేజీ తెరుచుకుంటుంది.

దీని తర్వాత మీరు మీ రిజిస్ట్రేషన్ నంబర్, క్యాప్చాను నమోదు చేసి, 'గెట్ యువర్ ఓటీపీ'పై క్లిక్ చేయాలి.

మీ మొబైల్ నంబర్‌కు వచ్చిన ్ఘుని నమోదు చేసి, ముందుకు కొనసాగండి.

దీని తర్వాత మీ చెల్లింపు చరిత్ర, వాయిదాల స్థితి, వఖ్జ స్థితిని చూడటానికి మీరు 'గెట్ డేటా' పై క్లిక్ చేయాలి.

మీ వ-ఖ్జ సమాచారం ఇక్కడ అప్‌డేట్ చేయబడి, వాయిదాల డేటా అంతా కనిపిస్తుంటే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. 23వ వాయిదా కూడా మీ ఖాతాకు జమ చేయబడుతుంది.

### పీఎం కిసాన్ 23వ విడత ఎప్పుడు వస్తుంది?

పీఎం కిసాన్ యోజన 23వ విడత విడుదల తేదీని కేంద్ర ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే 2024, 2025 సంవత్సరాల ట్రెండ్‌లను బట్టి చూస్తే, ఈ ఆర్థిక సంవత్సరపు మొదటి విడత జూన్, జూలై నెలలో అందవచ్చు.

## ముంచుకొస్తున్న మందుల ముప్పు ఒకేసారి ఐదుకుపైగా మందులు వాడుతున్నారా? ఐతే జాగ్రత్త



మందులు రాసే ముందు పాత ప్రిస్క్రిప్షన్లను వైద్యులకు చూపించాలి. అవసరం లేని మందులను తగ్గించుకోవడమే ఉత్తమమని డాక్టర్ లు తెలుపుతున్నారు. ఇంకో విషయం ఏంటంటే ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా మందులు ధరలు కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని మందుల ధరలు పెరిగాయి. దీంతో పేషెంట్లకు ఆర్థిక భారం తప్పడం లేదు.. వయసు పైబడిన వారు రోగాల బారిన పడటం సహజం.. కానీ ఆ రోగాల నుంచి ఉపశమనం కోసం వాడే మందులే ఇప్పుడు వారి ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ముఖ్యంగా 60 ఏళ్లు పైబడిన వారిలో పాలీఫార్మసీ ఇబ్బంది పెడుతుంది.ఒకేసారి ఎక్కువ రకాల మందులు వాడటం పాలీఫార్మసీ అంటారు. ఇది ఈ మధ్య విపరీతంగా పెరుగుతోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మెడికల్ కాలేజీ పరిశోధక బృందం ఏడాది పాటు నిర్వహించిన అధ్యయనంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అధ్యయనంలో పాల్గొన్న వృద్ధుల్లో 64 శాతం మందికి డ్రగ్ రియాక్షన్ ముప్పు పొంచి ఉంది.ఎంత ఎక్కువ మెడిసిన్ వాడతారో ఈ ఎఫెక్ట్ అంత ఎక్కువగా ఉంటుంది.వృద్ధులు సగటున 7.4 రకాల మందులను వాడుతున్నారు. ఇందులో 24 శాతం మంది వృద్ధులు రోజుకు 10 కంటే ఎక్కువ మందులు వేసుకుంటున్నారు. మందుల మధ్య జరిగే రసాయనిక చర్యల వల్ల 17.6 శాతం మందిలో ఈ రియాక్షన్ అత్యంత ప్రమాదకరంగా ఉంది.కొన్ని రకాల మందులను కలిపి వాడటం వల్ల శరీరంలో విషతుల్యమైన మార్పులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు

1. ఆస్పిరిన్ ం క్లోపిడోగ్రెల్: గుండె సంబంధిత సమస్యల కోసం ఈ రెండూ కలిపి వాడితే రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉంది. 2. ఇన్సులిన్ ం బీటా-బ్లాకర్స్: షుగర్ లెవల్స్ పడిపోయినప్పుడు వచ్చే హెచ్చరిక లక్షణాలను బీటా-బ్లాకర్స్ అణచివేస్తాయి. దీనివల్ల రోగి కోమాలోకి వెళ్లే ఛాన్స్ ఉంది. 3. ఇన్హిబిటర్లు ం పొటాషియం: వీటివల్ల రక్తంలో పొటాషియం స్థాయి పెరిగి నేరుగా గుండెపై ప్రభావం పడుతుంది. కళ్లు తిరగడం, తీవ్రమైన అలసట, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. లి శరీర సమతుల్యత దెబ్బతిని కిందపడిపోయే ప్రమాదం ఉంది. లి ఒక మందు వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్‌ను మరో వ్యాధిగా భ్రమపడి, మరిన్ని కొత్త మందులు వాడటం వల్ల రోగిపై ఆర్థిక భారం కూడా పెరుగుతుంది. మందులు రాసే ముందు పాత ప్రిస్క్రిప్షన్లను వైద్యులకు చూపించాలి. అవసరం లేని మందులను తగ్గించుకోవడమే ఉత్తమమని డాక్టర్ లు తెలుపుతున్నారు. ఇంకో విషయం ఏంటంటే ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాల కారణంగా మందులు ధరలు కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నాయి. అయితే ఇప్పటికే కొన్ని మందుల ధరలు పెరిగాయి.

# పొరపాటున వేరే నంబర్‌కు రీఛార్జ్ చేశారా? జియో యూజర్లు తమ డబ్బును తిరిగి పొందే సింపుల్ ప్రాసెస్ ఇదే!




ఎవరైనా పొరపాటున రీఛార్జ్ చేసుకుంటే మూడు గంటల్లోగా రీఫండ్ రిక్వెస్ట్ పంపాలని రిలయన్స్ జియో తెలిపింది. ఆ తర్వాత ఆ రిక్వెస్ట్‌ను అంగీకరించబోమని పేర్కొంది. రిలయన్స్ జియో ఆ రిక్వెస్ట్‌ను పరిశీలించి కొన్ని గంటల్లోనే డబ్బును రీఫండ్ చేస్తుంది. మొబైల్ రీఛార్జ్ రోజురోజుకీ ఖరీదైనదిగా మారుతోంది. గతంలో 10 లేదా 20 రూపాయలతో రీఛార్జ్ చేసుకునే వీలుండేది. కానీ ఇప్పుడు కనీసం 199 రూపాయలు రీఛార్జ్ చేసుకోవాల్సి వస్తోంది. ఒకవేళ ఎవరైనా పొరపాటున వేరే నంబర్‌కు రీఛార్జ్ చేస్తే, అది పెద్ద నష్టమే! ఆ రీఛార్జ్‌తో పాటు పెట్టిన డబ్బు కూడా వృధా అవుతుంది. కానీ జియో తన వినియోగదారులను ఈ సమస్య నుండి విముక్తి చేయబోతోంది. ఇప్పుడు మీరు పొరపాటున రీఛార్జ్ చేస్తే, ఆ డబ్బు మీకు వాపసు వస్తుంది. అది ఎలాగో తెలుసా? మీరు తొందరలో పొరపాటున రీఛార్జ్ చేసి ఉంటే ఇప్పుడు మీరు రీఫండ్ సౌకర్యాన్ని పొందవచ్చు. ఈ సౌకర్యం రిలయన్స్ జియో కస్టమర్లకు మాత్రమే అందుబాటులో ఉంది. కస్టమర్లు రీఛార్జ్ చేసిన తర్వాత పరిమిత సమయంలోగా వీఎజీఅశీ యాప్‌లో రీఫండ్ రిక్వెస్ట్ పంపితే, వెరిఫికేషన్ తర్వాత కొన్ని గంటల్లోనే ఆ రీఛార్జ్ డబ్బును రీఫండ్ పొందవచ్చు. పొరపాటున అలాంటి రీఛార్జ్ జరిగినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కంపెనీ తెలియజేసింది. వీఎజీఅశీ యాప్ ద్వారా రీఫండ్ పొందవచ్చు. అయితే మీరు వీఎజీఅశీ యాప్ లేదా అధికారిక ఛానెళ్ల ద్వారా రీఛార్జ్ చేస్తే మాత్రమే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. మీరు ్ఖువ్ఎ లేదా ్రాష్ట్రశీఅవూవ యాప్ వంటి థర్డ్ పార్టీ యాప్‌ల నుండి రీఛార్జ్ చేస్తే, మీరు ఈ రీఫండ్ అవకాశాన్ని పొందలేరు.

### రీఫండ్ ఎలా పొందాలి?

మీరు పొరపాటున వేరే నంబర్‌కు రీఛార్జ్ చేస్తే, అప్పుడు ముందుగా మీరు వీఎజీఅశీ యాప్‌ను తెరిచి మీ ఖాతాలోకి లాగిన్ అవ్వాలి.

ఆ తర్వాత ట్రాన్సాక్షన్ హిస్టరీ విభాగానికి వెళ్లి తప్పుగా జరిగిన రీఛార్జ్‌ను ఎంచుకోండి.

ఇక్కడ మీకు 'ప్లాన్‌ను రద్దు చేయి' అనే ఎంపిక కనిపిస్తుంది. అయితే, ఇది పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

ఇప్పుడు తదుపరి దశలో మీరు రీఛార్జ్ రద్దుకు గల కారణాన్ని తెలియజేయాలి. ఆ తర్వాత మీరు వాపసు అభ్యర్థనను పంపాలి.

ఎవరైనా పొరపాటున రీఛార్జ్ చేసుకుంటే మూడు గంటల్లోగా రీఫండ్ రిక్వెస్ట్ పంపాలని రిలయన్స్ జియో తెలిపింది. ఆ తర్వాత ఆ రిక్వెస్ట్‌ను అంగీకరించబోమని పేర్కొంది. రిలయన్స్ జియో ఆ రిక్వెస్ట్‌ను పరిశీలించి కొన్ని గంటల్లోనే డబ్బును రీఫండ్ చేస్తుంది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్ ఇక నుంచి ఏటీఎం, యూపీఐ ద్వారా పీఎఫ్ నిధులు విత్ డ్రా..!




ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తన కోట్లాది మంది చందాదారుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. మే నెలాఖరు నాటికి, పీఎఫ్ ఖాతాదారులు తమ నిధులను ఏటీఎం, యూపీఐ ద్వారా విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. సుమారు 7.8 కోట్ల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ నిర్ణయం, పీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని మరియు కాగితపు పనిని పూర్తిగా తొలగించనుంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) తన కోట్లాది మంది చందాదారుల కోసం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతోంది. మే నెలాఖరు నాటికి, పీఎఫ్ ఖాతాదారులు తమ నిధులను ఏటీఎం యూపీఐ ద్వారా విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించనుంది. సుమారు 7.8 కోట్ల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ నిర్ణయం, పీఎఫ్ ఉపసంహరణ ప్రక్రియలో ఉన్న జాప్యాన్ని మరియు కాగితపు పనిని పూర్తిగా తొలగించనుంది.

### ఏమిటీ జూఖీూ 3.0 ప్రాజెక్ట్?

ప్రావిడెంట్ ఫండ్ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయడం, వేగవంతం చేయడం, పారదర్శకతను పెంచడం లక్ష్యంగా 'జూఖీూ 3.0' ప్రాజెక్ట్‌ను ప్రభుత్వం చేపట్టింది. ఈ వ్యవస్థ 2026 మధ్య నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. దీనివల్ల క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్ సమయం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుతం పీఎఫ్ డబ్బు రావడానికి 10 నుండి 20 రోజులు పడుతోంది. కొత్త విధానంలో ఇది కేవలం 2 నుండి 5 రోజులకు తగ్గుతుంది. రూ. 5 లక్షల వరకు ఉన్న క్లెయిమ్‌లు ఎటువంటి మానవ ప్రమేయం లేకుండా ఆటోమేటిక్‌గా ప్రాసెస్ చేయడం జరుగుతుంది. ఇకపై ఆధార్ ధృవీకరించిన ఖాతాలకు పాస్‌బుక్ లేదా చెక్కుల ఫోటోలు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు.

### నగదు ఉపసంహరణ ఎలా?

కొత్త విధానం ప్రకారం, సభ్యులకు వారి పీఎఫ్ ఖాతాతో అనుసంధానించిన ఒక ప్రత్యేక ఏటీఎం కార్డు జారీ చేయడం జరుగుతుంది.

1. ATM ఉపసంహరణ: ఈ కార్డు ద్వారా నేరుగా ఏటీఎం మెషీన్ల నుండి నగదు తీసుకోవచ్చు.

2. UPI బదిలీ: గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్‌ల ద్వారా పీఎఫ్ నిధులను నేరుగా బ్యాంకు ఖాతాకు బదిలీ చేసుకోవచ్చు.

3. పరిమితి: ప్రాథమిక దశలో గరిష్టంగా రూ. 1 లక్ష వరకు విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుందని అంచనా.

### ఉద్యోగం మారినప్పుడు ఆటోమేటిక్ బదిలీ

చాలామంది ఉద్యోగం మారినప్పుడు పాత కంపెనీ నుండి కొత్త కంపెనీకి పీఎఫ్ బదిలీ చేసుకోవడానికి ఇబ్బందులు పడేవారు. జూఖీూ 3.0 ద్వారా, ఉద్యోగి మారిన వెంటనే పీఎఫ్ బ్యాలెన్స్ ఆటోమేటిక్‌గా కొత్త యజమానికి బదిలీ అవుతుంది. దీనివల్ల పాత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు.

### అర్హతలు నిబంధనలు

ఈ సదుపాయాన్ని పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి:

### సభ్యుని ఖాూచీయాక్టివ్‌గా ఉండాలి.

ఖాతాకు ఆధార్, పాన్ బ్యాంక్ ఖాతా అనుసంధానమై ఉండాలి.

ఉద్యోగం కోల్పోయిన వారు నెల రోజుల తర్వాత 75% నిధులను, రెండు నెలల తర్వాత మిగిలిన 25% నిధులను విత్‌డ్రా చేసుకోవచ్చు.

పీఎఫ్ అనేది పదవీ విరమణ కాలం నాటి ప్రధాన పొదుపు అని నిపుణులు గుర్తు చేస్తున్నారు. దీనిపై వచ్చే చక్రవడ్డీ భవిష్యత్తులో పెద్ద మొత్తాన్ని అందిస్తుంది. కాబట్టి, అత్యవసరమైతేనే డబ్బు తీయడం ఉత్తమం. వరుసగా ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన తర్వాత పీఎఫ్ విత్‌డ్రా చేస్తే దానిపై ఎటువంటి ఆదాయపు పన్ను ఉండదు. ఈ సరికొత్త మార్పులతో సామాన్య ఉద్యోగులకు తమ సొంత డబ్బుపై పూర్తి నియంత్రణ లభించనుంది.

## రత్నాల గనిలో దొరికిన అపురూప నిధి 11,000 క్యారెట్ల భారీ కెంపు దీని విలువ తెలిస్తే షాక్ అవ్వాల్సిందే!




రత్నాల గనిగా పేరుగాంచిన మయన్మార్‌లో మరోసారి అద్భుతమైన నిధి వెలుగుచూసింది. ఈ ఆగ్నేయాసియా దేశంలో ఇప్పటివరకు లభించిన రత్నాలన్నింటిలోకీ అతిపెద్దదైన ఒక భారీ కెంపు లభ్యమైంది. దీని బరువు వింటే ఎవరైనా ముక్కున వేలేసుకోవాల్సిందే. ఏకంగా 11,000 క్యారెట్ల బరువున్న ఈ కెంపు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మయన్మార్‌లో ఒక అద్భుతం జరిగింది. మయన్మార్‌లోని రత్నాల నిక్షేపాలకు ప్రసిద్ధి చెందిన ఒక ప్రాంతంలో గని తవ్వకాలు జరుపుతుండగా ఈ భారీ రత్నం బయటపడింది. ప్రపంచ రత్నాల చరిత్రలోనే ఇది ఒక అరుదైన, అతిపెద్ద ఆవిష్కరణగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ కెంపు పరిమాణం, నాణ్యత చూసి గని కార్మికులతో పాటు అధికారులు కూడా ఆశ్చర్యపోయారు. సాధారణంగా కెంపులు చాలా చిన్న పరిమాణంలో లభిస్తాయి. కానీ, ఇంత భారీ పరిమాణంలో, నాణ్యమైన ఎరుపు రంగులో ఉన్న కెంపు దొరకడం అనేది ఖగోళ వింత కంటే తక్కువేమీ కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రత్నం పొడవు, వెడల్పు కూడా చాలా ఎక్కువగా ఉండటం విశేషం. అంతర్జాతీయ మార్కెట్లో కెంపులకు ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. నాణ్యతను బట్టి ఒక్కో క్యారెట్ ధర వేల నుండి లక్షల రూపాయల వరకు ఉంటుంది. అటువంటిది 11,000 క్యారెట్ల బరువున్న ఈ కెంపు విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని ప్రాథమిక అంచనా. దీనిని పాలిష్ చేసి, ముక్కలుగా చేస్తే దాని విలువ ఇంకా పెరిగే అవకాశం ఉంది. అయితే, ఇది ఒకే శిలగా ఉండటం వల్ల దీనికి చారిత్రక ప్రాధాన్యత కూడా తోడైంది. ప్రపంచవ్యాప్తంగా లభించే అత్యుత్తమ నాణ్యత గల కెంపులలో 90 శాతం మయన్మార్ నుండే వస్తాయి. వీటిని మొగోక్ రూబీస్ అని పిలుస్తారు. వీటికున్న ముదురు ఎరుపు రంగుప్రపంచంలో మరెక్కడా దొరకదు. ఇప్పుడు దొరికిన ఈ భారీ కెంపు కూడా అదే కోవకు చెందినది కావడంతో దీనికి గిరాకీ విపరీతంగా పెరిగింది.

పెడల్ ఎక్సర్‌సైజర్ జం వాకింగ్ ప్యాడ్! హోమ్ వర్కౌట్‌కు ఏది బెస్ట్

ప్రస్తుతం ఈ అరుదైన నిధిని మయన్మార్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచింది. దీనిని అంతర్జాతీయ వేలంలో ఉంచుతారా లేక దేశ గర్వకారణంగా మ్యూజియంలో ప్రదర్శనకు పెడతారా అనేది ఇంకా నిర్ణయించలేదు.

## రైల్వేస్టేషన్‌లో ఓ ట్రైన్‌కు ప్లాట్‌ఫామ్ ఎలా నిర్ణయిస్తారో తెల్సా



రైల్వే స్టేషన్‌లో ఏ ట్రైన్ ఏ ప్లాట్‌ఫామ్‌కు రావాలో ఎవరు నిర్ణయిస్తారు? కేవలం ఒక షెడ్యూల్ మాత్రమే ఉంటుందా లేక మరేదైనా కారణాలు ఉంటాయా? వందే భారత్, రాజధాని వంటి రైళ్లకు ఎందుకు ఎప్పుడూ ఒకటో ప్లాట్‌ఫామ్ ఇస్తారు? విజయవాడ, సికింద్రాబాద్ లాంటి పెద్ద జంక్షన్‌లలో ప్లాట్‌ఫామ్ కేటాయింపు వెనుక ఉన్న అసలు రహస్యాలు ఈ కథనంలో.. రైలు ప్రయాణంలో ప్లాట్‌ఫామ్ నంబర్ తెలుసుకోవడం ప్రయాణికులకు చాలా ముఖ్యం. ప్రతి స్టేషన్‌లో దీని కోసం ఒక ప్రత్యేక వ్యవస్థ ఉంటుంది. దానిని 'స్టాండింగ్ ఆపరేటింగ్ ప్రొసీజర్' అని పిలుస్తారు. అంటే ఏ రైలు ఏ సమయానికి రావాలి, ఏ ప్లాట్‌ఫామ్‌పై ఆగాలి అనే షెడ్యూల్ ముందే ఉంటుంది. అయితే, కొన్నిసార్లు రైళ్లు ఆలస్యమైనప్పుడు ఈ కేటాయింపుల్లో మార్పులు జరుగుతుంటాయి. ప్లాట్‌ఫామ్ కేటాయింపును ప్రభావితం చేసే ప్రధాన అంశాలు ఇవే:

1. రైలు ప్రాధాన్యత:

వందే భారత్, రాజధాని, శతాబ్ది లాంటి ప్రీమియం రైళ్లకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుంది. ప్రయాణికులకు స్టేషన్ నుండి సులభంగా బయటకు వెళ్లే వీలు కల్పించడానికి వీటికి గరిష్టంగా ప్లాట్‌ఫామ్ నంబర్ 1 కేటాయిస్తారు. మెయిన్ ఎంట్రన్స్ కు దగ్గరగా ఉండటం వల్ల ప్రయాణికులు సులభంగా లోపలికి రావడానికి, బయటకు వెళ్లడానికి వీలుంటుంది.

2. ప్రయాణ దిశ:

రైలు ఏ వైపు నుండి వస్తోంది, ఏ వైపు వెళ్తోంది అనేది చాలా ముఖ్యం. ఎక్కువ ట్రాక్‌లు మారకుండా నేరుగా మెయిన్ లైన్‌లోకి వెళ్లిపోయేలా ప్లాట్‌ఫామ్‌ను ఎంపిక చేస్తారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా ఇతర రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగదు.

3. రైలు పొడవు:

అన్ని ప్లాట్‌ఫామ్‌ల పొడవు ఒకేలా ఉండదు. 24 కోచ్‌లు ఉండే ఎక్స్‌ప్రెస్ రైలుకు పొడవైన ప్లాట్‌ఫామ్ కావాలి, అదే మెము లేదా ప్యాసింజర్ రైళ్లకు చిన్న ప్లాట్‌ఫామ్ సరిపోతుంది. అలాగే గూడ్స్ రైళ్లకు వాటి పొడవును బట్టి ప్రత్యేకమైన లూప్ లైన్లు లేదా ప్లాట్‌ఫామ్‌లను కేటాయిస్తారు. ఈ ఆపరేషన్లన్నీ స్టేషన్ మాస్టర్, సెక్షన్ కంట్రోలర్ పర్యవేక్షణలో జరుగుతాయి. వీటితో పాటు ఇంటర్లాకింగ్ సిస్టమ్, ఆటోమేటిక్ సిగ్నలింగ్ లాంటి సాంకేతిక అంశాలు కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తాయి. మన రైల్వే వ్యవస్థ ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో చెప్పడానికి ఈ మేనేజ్‌మెంట్ ఒక గొప్ప ఉదాహరణ.

## ఒక్క డాలర్ విలువ 15 లక్షల రియాల్స్- పతనమైన ఇరాన్ కరెన్సీ- మళ్లీ హింస తప్పదా



అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 15లక్షల రియాల్స్‌కు చేరుకున్న ఇరాన్ కరెన్సీ- ప్రభుత్వ వ్యతిరేక నిరసనలో ఇప్పటికే 6వేల మంది బలి- కరెన్సీ పతనంతో ప్రజల తిరుగుబాటుకు అవకాశం!- ఇరాన్‌ను మోహరించిన అమెరికా అంతర్జాతీయ ఆంక్షలతో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. ఇరాన్ కరెన్సీ ఒక్క అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 15లక్షల రియాళ్లకు చేరుకుంది. ప్రజలు నిత్యావసరాలకు దూరమై అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికే 6వేలమందికి పైగా ప్రాణాలు కోల్పోయిన ఇరాన్‌లో మరోసారి ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు చెలరేగితే పరిస్థితి ఏంటన్న ఆందోళనల నెలకొంది. మరోవైపు మిడిలీస్ట్‌లో అమెరికా యుద్ధ విమాన వాహక మోహరించి ఉంది. పౌర ఆందోళనలు రక్తసిక్తమైన వేళ ఇరాన్‌లో కరెన్సీ రియాల్ విలువ రికార్డు స్థాయిలో పతనమైంది. ఒక్క అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రియాల్ విలువ 15 లక్షలకు సమానమైంది. కరెన్సీ విలువ దారుణంగా పడిపోతుండటంతో నిత్యావసరాలను కొనుగోలు చేయడం కూడా ప్రజలకు భారంగా మారుతోంది. అణు కార్యక్రమాలు చేపడుతోందన్న నెపంతో ఇరాన్‌పై అంతర్జాతీయంగా భారీస్థాయిలో ఆర్థిక ఆంక్షలు అమలవడమే ఇందుకు ప్రధాన కారణం. అవినీతిని తగ్గించేందుకు ఇరాన్ ఇప్పటికే తన సబ్సిడీ కరెన్సీరేట్లను గణనీయంగా పరిమితం చేసింది. పెరుగుతున్న ఖర్చులను భరించడానికి దేశ ప్రజలకు నెలకు 7 డాలర్లకు సమానమైన మొత్తాన్ని కూడా అందించింది. ఇరాన్‌లో దశాబ్దం క్రితం నుంచే భారీగా కరెన్సీ పతనమవుతూ వస్తోంది. 10 ఏళ్ల క్రితం ఒక డాలర్‌కు 32వేల రియాల్స్‌ను ఇరాన్ ప్రజలు చూశారు. తాజాగా కరెన్సీ పతనం తీవ్రమవడంతో గతేడాది డిసెంబర్ 28న ఆందోళనలు మొదలయ్యాయి. ఇప్పటికే 5వేల 777 మంది నిరసనకారులు, 214 మంది ప్రభుత్వ దళాల సిబ్బంది, 86 మంది చిన్నారులు సహా ఆందోళనలకు దూరంగా ఉన్న 49 మంది పౌరులు సైతం మృతిచెందారు. అమెరికాకు చెందిన మానవ హక్కుల సంఘం ప్రతీ ఒక్కరి మృతిని నిర్ధరించిన తర్వాతే ఈ గణాంకాలను ప్రచురించింది. 41వేల 800 మందిని ఇరాన్ భద్రతా బలగాలు అరెస్టు చేసినట్లు పేర్కొంది. అయితే కేవలం 3వేల 117 మందే చనిపోయారని టెహ్రాన్ చెబుతోంది. అందులో 600 మందికి పైగా ఉగ్రవాదులు ఉన్నారని పేర్కొంది. 1979 ఇస్లామిక్ విప్లవం సమయంలో ఇరాన్‌లో ఈ స్థాయిలో మరణాలు సంభవించాయి. తాజా హింసకు అమెరికా మద్దతు ఇస్తున్న సాయుధ ఉగ్రవాదులే కారణమని ఇరాన్ చెబుతోంది. ఇరాన్‌లో ఏ క్షణమైనా దాడులు చేపట్టేందుకు సిద్ధమైన అమెరికా మధ్యప్రాచ్యంలో అత్యంత శక్తిమంతమైన యుద్ధవిమానాల వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను, గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లను మోహరించింది. ఖమేనీ పాలనను ముగించాల్సిన సమయం వచ్చిందని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తేల్చిచెప్పారు. ఒకప్పుడు ఇరాన్ వెలుపల బఫర్‌జోన్ మాదిరిగా అనేక మిలీషియా సంస్థలు ఉండేవి. లెబనాన్‌లోని హెజ్బొల్లా, గాజాలోని హమాస్, యెమెన్‌లో హూతీలు, సిరియాలోని అసద్ ప్రభుత్వంతో పాటు ఇరాక్‌లో మిలీషియాలు ఇరాన్ కనుసన్నల్లో పనిచేసేవి. ఈ యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్ ద్వారా ఇరాన్ మిడిలీస్ట్ అంత శక్తిని ప్రయోగించింది. ఇటీవలి గాజా యుద్ధం తర్వాత అవన్నీ బలహీనంగా మారాయి. జూన్‌లో ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో ఇరాన్ బలహీనపడిందన్న అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా దాడి చేసినా అవి స్పందించే అవకాశాలు తక్కువే ఉన్నాయి. అయితే, ఇరాన్‌లో సాధారణంగా మూడు రకాల కరెన్సీ ఎక్స్ఛేంజీలను వినియోగిస్తారు. అవి అధికారిక, కమర్షియల్, ఫ్రీ- మార్కెట్ ధరల విధానాన్ని ఇరాన్ అనుసరిస్తోంది. కాగా, అధికారిక, కమర్షియల్ ఎక్స్ఛేంజీ రేట్లతో పోలిస్తే, ఓపెన్ మార్కెట్ ధరలో చాలా వ్యత్యాసం ఉంటుంది. డాలర్ల రెమినెట్స్ కోసం దీన్ని ఉపయోగిస్తుండటమే ఫ్రీ-మార్కెట్ డిమాండ్‌కు కారణమని సమాచారం. ప్రస్తుతం ఆ ఎక్స్ఛేంజీలోనే రియాల్ విలువ భారీగా క్షీణించింది. అయితే, ఇరాన్ అధికారిక కరెన్సీ రియాల్ అయినప్పటికీ, ఆ దేశ ప్రజలు స్థానికి అవసరాల రీత్యా తోమాన్‌ను అధికంగా ఉపయోగిస్తుంటారు.

## డబ్ల్యూటీసీ పాయింట్ల ఒత్తిడి
## పిచ్‌ల తయారీపై రాహుల్ ద్రవిడ్ సంచలన వ్యాఖ్యలు!



డబ్ల్యూటీసీ పాయింట్ల కోసం హోమ్ టీమ్స్ అన్నీ రిజల్ట్ ఓరియెంటెడ్ పిచ్‌లనే కోరుకుంటున్నాయ్- ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి పెరగడం వల్ల పిచ్‌ల స్వభావం మారుతోంది- ద్రవిడ్ కామెంట్స్ టెస్ట్ క్రికెట్ అంటే ఒకప్పుడు ఐదు రోజుల పాటు ఓపికతో ఆడే ఆట. కానీ ఇప్పుడు సీన్ మొత్తం మారిపోయింది. కేవలం మూడు లేదా నాలుగు రోజుల్లోనే మ్యాచ్‌లు ముగిసిపోతున్నాయి. అసలు బ్యాటర్లు తడబడటానికి బౌలర్లు రెచ్చిపోవడానికి కారణం కేవలం టెక్నిక్ లోపమేనా? లేక దీని వెనుక ఏదైనా బలమైన కారణం ఉందా? ఈ విషయంలో టీమ్ ఇండియా మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. డబ్ల్యూటీసీ పాయింట్ల వేటలో పడి అసలైన టెస్ట్ క్రికెట్ మజా ఎక్కడో మిస్ అవుతోందనే సంకేతాలను ఆయన ఇచ్చారు. ద్రవిడ్ ఏమన్నారనే వివరాల్లోకి వెళితే!

### పాయింట్ల ఒత్తిడి- మారిన పిచ్‌ల తీరు

డబ్ల్యూటీసీ పాయింట్ల ప్రాముఖ్యం పెరగడంతో హోమ్ టీమ్స్‌పై ప్రతి మ్యాచ్ గెలవాలనే ఒత్తిడి విపరీతంగా పెరిగిపోయిందని రాహుల్ ద్రవిడ్ అభిప్రాయపడ్డారు. "పాత రోజుల్లో మనం కేవలం సిరీస్ గెలిస్తే చాలు అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు ప్రతి టెస్ట్ మ్యాచ్ రిజల్ట్ పాయింట్ల పట్టికపై ప్రభావం చూపుతోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఒత్తిడి వల్లే పిచ్ క్యూరేటర్లు ఫలితం వచ్చేలా, అంటే బౌలర్లకు ఎక్కువగా అనుకూలించేలా వికెట్లను తయారు చేస్తున్నారని ద్రవిడ్ వివరించారు. దీనివల్ల బ్యాటర్లు క్రీజులో నిలబడటం కష్టతరంగా మారుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఇండియాలోనే కాదు- ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి!

చాలామంది కేవలం ఇండియాలోనే పిచ్‌లు బౌలర్లకు సహకరిస్తాయని భావిస్తుంటారు. కానీ ద్రవిడ్ ఈ వాదనను కొట్టిపారేశారు. డబ్ల్యూటీసీ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఫలితం ఆధారిత పిచ్‌లే కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. హోమ్ అడ్వాంటేజ్‌ను వాడుకుంటూ ప్రత్యర్థిని దెబ్బకొట్టడానికి ప్రతి దేశం బౌలర్లకు అనుకూలించే వికెట్లనే కోరుకుంటోంది. ఎవరూ కూడా మ్యాచ్ డ్రా అవ్వాలని కోరుకోవడం లేదని, ఫలితం కోసం పిచ్‌లను ఎక్స్‌ట్రీమ్ కండిషన్స్‌లోకి తీసుకెళ్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను కోచ్‌గా ఉన్న సమయంలో కూడా ఈ పాయింట్ల ఒత్తిడిని చాలాసార్లు అనుభవించానని ద్రవిడ్ గుర్తు చేసుకున్నారు.

### పాయింట్ల పట్టికలో వెనుకబడ్డ భారత్

ప్రస్తుతం జరుగుతున్న డబ్ల్యూటీసీ (2025-27) సైకిల్‌లో టీమ్ ఇండియా పరిస్థితి ఏమంత బాగోలేదు. తాజాగా అందుబాటులో ఉన్న పాయింట్ల పట్టిక ప్రకారం భారత్ 9 మ్యాచుల్లో 4 విజయాలు, 4 ఓటములతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. భారత్ విన్నింగ్ పర్సంటేజ్ కేవలం 48.15 శాతంగానే ఉంది. ఆస్ట్రేలియా 87.50 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్, సౌత్ ఆఫ్రికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. భారత్ గనుక 2027లో జరిగే ఫైనల్ చేరాలంటే రాబోయే సిరీస్‌ల్లో ప్రతి మ్యాచ్‌ను అత్యంత భారీ తేడాతో గెలవాల్సి ఉంటుంది.

### గత ప్రదర్శన- ఎదురైన సవాళ్లు

టీమ్ ఇండియా తన డబ్ల్యూటీసీ ప్రయాణంలో ఇప్పటివరకు మిశ్రమ ఫలితాలను అందుకుంది. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకోగా, వెస్ట్ ఇండీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. అయితే సౌత్ ఆఫ్రికా చేతిలో సొంతగడ్డపైనే 0-2తో వైట్‌వాష్ అవ్వడం భారత్ అవకాశాలను దెబ్బతీసింది. పిచ్‌లు బౌలర్లకు ఎక్కువగా సహకరించడం వల్ల మన బ్యాటర్లు వరుసగా విఫలమవ్వడం ఇక్కడ గమనించాల్సిన విషయం. కేవలం ఫలితం కోసమే వికెట్లు తయారు చేయడం వల్ల టెస్ట్ క్రికెట్‌లో ఉండే సహజమైన బ్యాటింగ్ క్లాస్ తగ్గిపోతోందని విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.

### ఫైనల్ చేరే అవకాశాలు ఎంత

డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికను గమనిస్తే భారత్ కంటే పాకిస్థాన్ మెరుగైన స్థానంలో ఉండటం గమనార్హం. రాహుల్ ద్రవిడ్ చెప్పినట్లుగా ఫలితాల కోసం చూసే క్రమంలో బ్యాటింగ్ వైఫల్యాలు ఎదురవ్వకుండా జాగ్రత్త పడితేనే టీమ్ ఇండియా తన ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకోగలదు. పిచ్‌ల తయారీలో సమతుల్యత పాటిస్తూ స్వదేశంలో జరిగే మ్యాచుల్లో గరిష్ఠ పాయింట్లు సాధించడం ఇప్పుడు టీమ్ ఇండియా ముందున్న ఏకైక మార్గం. డబ్ల్యూటీసీ ఒత్తిడిని అధిగమించి భారత్ అద్భుతం సృష్టిస్తుందో లేదో వేచి చూడాలి. ఏదేమైనా టెస్ట్ క్రికెట్‌లో పిచ్‌ల తయారీ అనేది డబ్ల్యూటీసీ పాయింట్ల చుట్టూ తిరుగుతోంది. రాహుల్ ద్రవిడ్ చేసిన ఈ కామెంట్స్ పిచ్ క్యూరేటర్లకు టీమ్ మేనేజ్‌మెంట్‌కు ఒక కొత్త ఆలోచనను ఇస్తోంది.

## వావ్.. ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ వాకింగ్ చేస్తే ఇన్ని ప్రయోజనాలా

**జస్ట్ వాకింగే కదా అనుకుంటారు చాలామంది. కానీ 12 నిమిషాలు ఫ్రెండ్స్‌తో మట్లాడుతూ చేసే వాకింగ్ మీ జీవితాన్ని ఆనంద మయం చేస్తుంది**



వాకింగ్ ఆరోగ్యానికి మంచిదనే విషయం తెలిసిందే. కానీ చేసే పద్ధతిని బట్టి కూడా కొన్ని అదనపు ప్రయోజనాలు చేకూరుతాయని మీకు తెలుసా? ఐయోవా స్టేట్ యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన ఒక తాజా అధ్యయనంలో అదే వెల్లడైంది. సాధారణ నడకతో పోలిస్తే ప్రియమైన వ్యక్తి లేదా బెస్ట్ ఫ్రెండ్‌తో కలిసి జస్ట్ 12 నిమిషాలు వాకింగ్ చేసినా మెదడు పనితీరులో సానుకూల మార్పులు జరుగుతాయని, ఇది మొత్తం ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుపై పాజిటివ్ ఇంపాక్ట్ చూపుతుందని తేలింది. అదెలాగో చూద్దాం పదండి. జస్ట్ వాకింగే కదా అనుకుంటారు చాలామంది. కానీ ఇదే మన జీవితాలను ఆరోగ్యంగా, ఆనందంగా ఉంచడంలో సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. అదోస్తులతో కలిసి 12 నిమిషాలు వాకింగ్ చేసినప్పుడు సరిగ్గా అదే జరుగుతున్నదని అధ్యయనం పేర్కొన్నది. ఈ సందర్భంగా ఒత్తిడి, ఆందోళన వంటివి తగ్గి సంతోషం, సామాజిక సంబంధాలు మెరుగుపడుతున్నట్లు నిపుణులు అంటున్నారు. అధ్యయనంలో భాగంగా పరిశోధకులు కొంతమంది కాలేజీ విద్యార్థులు తమకు ఇష్టమైన స్నేహితులతో కలిసి ఒక భవనం చుట్టూ వాకింగ్ చేయాలని సూచించారు. ఇలా కొంతకాలం రకరకాల వాకింగ్ పద్ధతుల ద్వారా శరీరంలో, ముఖ్యంగా మెదడులో జరుగుతున్న మార్పులను, సానుకూల, ప్రతికూల ప్రభావాలను ఎనలైజ్ చేశారు. స్నేహితులతో కలిసి వాకింగ్ చేస్తున్నప్పుడు పరస్పరం సంభాషించుకోవడం, సంబంధాలను గుర్తు చేసుకోవడం, సంతోషంగా మాట్లాడటం, ఎమోషనల్ సపోర్ట్ అందించుకోవడం వంటివి 12 నిమిషాల వ్యవధిలో మెదడులోని మూడ్, స్ట్రెస్ కంట్రోలింగ్, సోషల్ కనెక్షన్స్‌కు సంబంధించిన భాగాలను ప్రభావితం చేశాయని పరిశోధకులు కనుగొన్నారు. అంతేకాకుండా శరీరాన్ని కదిలిస్తూ విశ్వసనీయంగా మాట్లాడటం ఎమోషన్ ప్రాసెసింగ్ అండ్ బాండింగ్‌కు సంబంధించిన బ్రెయిన్ ఏరియాలను ఉత్తేజ పరిచినట్లు గుర్తించారు. అంటే మొత్తానికి ఫ్రెండ్స్‌తో కలిసి వాకింగ్ చేయడం ఆందోళనను తగ్గించి, సానుభూతిని, సంతోషాన్ని, సానుకూల భావాన్ని పెంపొందించడంలో అద్భుతంగా సహాయపడిందని కనుగొన్నారు. అందుకే వీలైతే స్నేహితులతో కలిసి వాకింగ్ చేయండి.. ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారని నిపుణులు సూచిస్తున్నారు.

## ప్రెగ్నెన్సీ టైమ్‌లో ఒత్తిడిని తగ్గించుకోవాలా? - ఈ ఆహార పదార్థాలు తీసుకోవాలట!

**ప్రెగ్నెన్సీ టైమ్ లో స్ట్రెస్ కంట్రోల్ మన చేతుల్లోనే! - ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాలని నిపుణుల సూచన!!**



ప్రెగ్నెన్సీ టైమ్‌లో శరీరంలో జరిగే మార్పులు, హార్మోన్ల స్థాయుల్లో హెచ్చుతగ్గుల కారణంగా ఒత్తిడి, ఆందోళనలు సహజమే! అయితే, ఇలా ఒత్తిడికి లోనవడం మంచిది కాదంటున్నారు నిపుణులు. గర్భంతో ఉన్నప్పుడు ఈ సమస్యల్ని జయించాలంటే ఆహారమే అత్యుత్తమమైన ఔషధమని చెబుతున్నారు. ఈ క్రమంలో ఇందుకోసం కొన్ని రకాల ఆహార పదార్థాల్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

**అందుకే 'సి' విటమిన్ :**

ఇమ్యూనిటీని పెంపొందించే 'సి' విటమిన్ ఒత్తిడిని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు నిపుణులు. గర్భిణులు దీన్ని తీసుకోవడం వల్ల వారిలో ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్లు తగ్గిపోతుందని అంటున్నారు. ఫలితంగా, ఒత్తిడి, ఆందోళనలు దూరమవుతాయని పేర్కొంటున్నారు. విటమిన్ సి కోసం ఉసిరి, నిమ్మకాయ, కమలాఫలం, బ్రోకలీ, స్ట్రాబెర్రీ, బంగాళాదంపలు లాంటివి రోజువారీ మెనూలో చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రెగ్నెన్సీ టైంలో విటమిన్ సి తక్కువగా తీసుకోవడం వల్ల ఆందోళన భావాలు ఎక్కువగా ఉన్నాయని జీశీత్రఅం అధ్యయనం పేర్కొంది. కాబట్టి తగినంత తీసుకోవడం మంచిదంటున్నారు.

**పాల పదార్థాలు మంచివి :**

గర్భిణులు ఆరోగ్యకరమైన బరువును కొనసాగించాలంటే ప్రొటీన్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు పాలు, పాల పదార్థాలు రోజువారీ మెనూలో చేర్చుకోమంటున్నారు. అయితే, పాలు తాగడం వల్ల ఈ సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని కూడా దూరం చేసుకోవచ్చని సలహా ఇస్తున్నారు. ఎలాగంటే, పాలలో ఉండే లాక్టియమ్ అనే ప్రొటీన్ ఒత్తిడితో పోరాడే శక్తిని శరీరానికి అందిస్తుందని పేర్కొంటున్నారు. తద్వారా, బీపీ కూడా అదుపులో ఉంటుందని తెలియజేస్తున్నారు. అంతేకాదు, పాలు, పాల పదార్థాల్ని రోజూ తీసుకోవడం వల్ల రాత్రుళ్లు హాయిగా నిద్ర పడుతుందంటున్నారు. ఇక సోయా పాలు తాగే వారికి క్యాల్షియం, పొటాషియం, 'ఎ', 'డి' విటమిన్లు, ప్రొటీన్లు తగినన్ని లభిస్తాయని చెబుతున్నారు. ఈ పోషకాలన్నీ పిండం ఆరోగ్యంగా ఎదగడానికి దోహదం చేస్తాయంటున్నారు.

**చేపలతో ఒత్తిడికి చెక్ :**

ఒత్తిడి, ఆందోళనలు, మూడ్ స్వింగ్స్‌తో బాధపడే గర్భిణులు సీఫుడ్ ఎక్కువగా తింటే మంచిదంటున్నారు నిపుణులు. ముఖ్యంగా చేపల్లో అధికంగా ఉండే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, 'డి' విటమిన్ వంటి పోషకాలు ఒత్తిడిని తగ్గిస్తాయని చెబుతున్నారు. అంతేకాదు, ఈ ఫ్యాటీ ఆమ్లాలు పుట్టబోయే బిడ్డ మెదడు అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొంటున్నారు. అయితే, గర్భిణిగా ఉన్నప్పుడు చేపలు తినడం మంచిది కాదన్న అపోహ కూడా కొందరిలో ఉంటుంది. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నిపుణుల్ని అడిగి నివృత్తి చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

**సంతోషాన్నిచ్చే ధాన్యాలు :**

గర్భిణిగా ఉన్నప్పుడు ఎంత సంతోషంగా, ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటే అంత చురుకైన బిడ్డ పుడతాడని పెద్దలు అంటుంటారు. అందుకు, రోజూ తృణధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోమంటున్నారు నిపుణులు. కాయధాన్యాలు, ఓట్‌మీల్, బ్రౌన్ రైస్, గోధుమ బ్రెడ్ వంటివి తీసుకున్నప్పుడు మెదడులో ఎండార్ఫిన్లు విడుదలవుతాయని.. ఇవి ఒత్తిడితో పోరాడి సంతోషాన్ని మన సొంతం చేస్తాయని తెలియజేస్తున్నారు. అలాగే ఈ పదార్థాలు సెరటోనిన్ అనే మరో హార్మోన్‌ని విడుదల చేస్తాయని వివరిస్తున్నారు. ఫలితంగా, ఒత్తిడి దూరమవడంతో పాటు ఆరోగ్యంగానూ ఉండచ్చంటున్నారు.

**పచ్చివీ మంచివే :**

పచ్చిగా ఉండే పండ్లు, కాయగూరలు, ఆకుకూరల్లో ఒత్తిడితో పోరాడే గుణాలు అధికంగా ఉంటాయని ఓ అధ్యయనంలో తేలింది. ముఖ్యంగా, వీటిలో ఎక్కువగా ఉండే మెగ్నీషియం శరీరంలో కార్టిసాల్ స్థాయుల్ని తగ్గించి, బీపీని అదుపులో ఉంచడంలో సహకరిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సలాడ్స్, జ్యూసుల రూపంలో వీటిని తీసుకోవచ్చని సూచిస్తున్నారు. వారానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువసార్లు ఆకుకూరలు తినే వారి కంటే నెలకు ం23 సార్లు ఆకుకూరలు తినే వారిలో నిరాశ లక్షణాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నాయని చీఫ్‌అశీఋశ్రీ ాఆఅఏథ్రీఆతీఎ శీట వీవఌఆఎఅవ అధ్యయనం పేర్కొంది. అయితే, ఏది తీసుకున్నా పోషకాహార నిపుణుల సలహాలను బట్టి మితంగా తీసుకోవడం మంచిదంటున్నారు. అలాగే తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తినడం వల్ల తీసుకున్న ఆహారం సులభంగా జీర్ణమవుతుందని చెబుతున్నారు. అంతేకాదు, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తకుండా, దాని ప్రభావం మూడ్‌పై పడకుండా జాగ్రత్తపడచ్చని సలహా ఇస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య, మానసిక నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## మీకు తెలియకుండానే మీ పేరు మీద లోన్లు ఉండే ఛాన్స్- వెంటనే చెక్ చేసుకోండి ఇలా!

**దేశంలో పెరిగిపోతున్న ఐడెంటిటీ చోరీ కేసులు- దీంతో ఇబ్బంది పడుతున్న చాలా మంది ప్రజలు- మరి మీ ఐడెంటిటీ చోరీ అవ్వకుండా ఎలా నివారించాలో తెలుసా**




ప్రస్తుత డిజిటల్ యుగంలో బ్యాంకు ఖాతాల నిర్వహణ, నగదు చెల్లింపులు లాంటివి బ్యాంకుకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లోనే జరిగిపోతున్నాయి. ఈ కార్యకలాపాలన్నీ ఎంత సులభంగా జరుగుతున్నాయో అంతే వేగంగా ఆన్‌లైన్ మోసాలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో ఎప్పుడూ లోన్ కోసం దరఖాస్తు చేసుకోని వారికి కూడా రుణదాతలు, బ్యాంకుల నుంచి కాల్స్ వస్తున్నాయి. లోన్ చెల్లించమని రుణదాతలు వారిని డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఐడెంటిటీ చోరీ. ఈ తరహా కేసులు ఈ మధ్య కాలంలో ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. టెలికాం కంపెనీలు రీసైకిల్ చేసిన సిమ్ కార్డులు (పాత నంబర్‌ను కొత్త కస్టమర్‌కు అమ్మడం) దుర్వినియోగం అయినప్పుడు ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతుంది. ఈ క్రమంలో ఐడెంటిటీ చోరీ నుంచి ఎలా బయటపడాలి? మీ పేరు, ఫోన్ నంబర్ లేదా పాన్ కార్డు ఉపయోగించి మరెవరైనా రుణం తీసుకుంటే గుర్తించడం ఎలా? కొత్త సిమ్ తీసుకునేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు ఏంటి? తదితర విషయాలు తెలుసుకుందాం. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాకు చెందిన షాలిని అనే యువతి 2024లో కొత్త సిమ్‌ను తీసుకుంది. సిమ్ యాక్టివేట్ అయిన వెంటనే ఆమెకు బ్యాంకు, లోన్ రికవరీ ఏజెంట్ల నుంచి కాల్స్ రావడం ప్రారంభమయ్యాయి. షాలిని తీసుకున్న సిమ్ నంబర్‌ను గతంలో ఇంద్రజిత్ వాడాడు. అతడు అనేక బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని వాయిదాలు చెల్లించకుండానే నంబర్‌ను డీయాక్టివేట్ చేశాడని దర్యాప్తులో తేలింది. దీంతో ఏడాదిపాటు షాలిని ఫోన్ కాల్స్ వల్ల మానసిక హింసకు గురైంది. వాస్తవానికి మాజీ కస్టమర్ తన సిమ్ నంబర్‌ను బ్యాంకుతో అప్‌డేట్ చేయకుండా డీయాక్టివేట్ చేసినప్పుడు అదే నంబరుతో సిమ్ తీసుకున్న వ్యక్తికి ఇబ్బందులు తప్పవని ఈ ఘటన తెలియజేస్తుంది.

బ్యాంకు అధికారులు ఏమంటున్నారంటే?

ఒక వ్యక్తి తన ఫోన్ నంబర్‌ను మార్చినప్పుడు బ్యాంకులో కేవైసీని అప్డేట్ చేయకపోతే, బ్యాంకు పాత నంబర్‌కే రికవరీ కాల్స్, మెసేజ్‌లను పంపుతుంటుందని సిమ్లాలోని యాక్సెస్ బ్యాంకు మేనేజర్ వినీత్ కుమార్ తెలిపారు. అప్పుడు కొత్తగా సిమ్ తీసుకున్న వ్యక్తి బ్యాంకు బ్రాంచ్‌ను సంప్రదించాలని వెల్లడించారు. ఆ నంబర్ ఇప్పుడు తన పేరు మీద ఉందని లిఖితపూర్వకంగా బ్యాంకుకు తెలియజేయాలని సూచించారు. అదనంగా కస్టమర్లు తమ బ్యాంకింగ్ యాప్‌లోని యాక్టివ్ లోన్స్ విభాగాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని చెప్పారు. మోసగాళ్లు తరచుగా పాత డేటాను ఉపయోగించి ఫిన్‌టెక్ యాప్‌లు (ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లు) ద్వారా నకిలీ రుణాలు పొందుతారని సైబర్ నేరాలను పర్యవేక్షించే డీఎస్పీ విపిన్ కుమార్ తెలిపారు. "మీ ఐడీని ఉపయోగించి మరొకరు డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేస్తుంది. మీ నంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తి లోన్ సంబంధిత మెసేజులు వస్తే దాన్ని తేలికగా తీసుకోకండి. మీ పేరిట ఉన్న మోసపూరిత రుణాలను గుర్తించడానికి అత్యంత విశ్వసనీయ మార్గం క్రెడిట్ నివేదిక. సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్ వంటి క్రెడిట్ బ్యూరోలు మీ ఆర్థిక రికార్డులను నిర్వహిస్తాయి. మీరు వీటిలో ఏడాదికొకసారి ఉచితంగా మీ క్రెడిట్ నివేదికను చూసుకోవచ్చు. నివేదికను డౌన్‌లోడ్ చేసిన తర్వాత అకౌంట్స్ లేదా ఎంక్వైరీలు విభాగం ఓపెన్ చేయండి. అప్పుడు ఎవరైనా మీ పేరిట నకిలీ లోన్లు తీసుకుంటే తెలిసిపోతుంది" అని విపిన్ కుమార్ స్పష్టం చేశారు. "మీ అన్ని ఆర్థిక లావాదేవీలు పాన్ కార్డ్ ఆధారంగా జరుగుతాయి. అందుకే సిబిల్ స్కోరు ద్వారా మీ మొత్తం యాక్టివ్ లోన్‌ల సంఖ్యను ట్రాక్ చేయవచ్చు. కొన్నిసార్లు, చిన్న వినియోగదారు రుణాల (మొబైల్ ఫైనాన్సింగ్ వంటివి) ముసుగులో పెద్ద మోసాలు జరుగుతాయి. ఇటువంటి మోసాలను అరికట్టడానికి ప్రతి నెలా మీ బ్యాంకు స్టేట్‌మెంట్లను జాగ్రత్తగా సమీక్షించాలి. మీ క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్‌లో ఏదైనా అనుమానాస్పద లావాదేవీలు ఉంటే వెంటనే ఫ్లాగ్ చేయండి. అలాగే వాడకంలో లేని క్రెడిట్ కారును ఇనాక్టివ్ లేదా లాక్ మోడ్‌లో ఉంచండి."

విపిన్ కుమార్, డీఎస్పీ

మీ క్రెడిట్ నివేదికలో అనుమానాస్పద రుణాన్ని మీరు గమనించినట్లయితే, మీరు నాలుగు దశలను అనుసరించడం ద్వారా ఉపశమనం పొందొచ్చని విపిన్ కుమార్ తెలిపారు. ముందుగా, రుణం ఇచ్చిన బ్యాంకు లేదా ఆర్థిక సంస్థకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. లేదంటే బ్యాంకు బ్రాంచ్‌ను సంప్రదించాలని చెప్పారు. అక్కడ లోన్ పత్రాలను అడగాలని, అప్పుడు బ్యాంకు మీకు సరైన సమాధానం ఇవ్వకపోతే ఆర్బీఐ అధికారిక పోర్టల్ (ఁఎం.తీఎఱ.శీతీస్త్ర.ఱఅ)లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

'మోసపోతే ఇలా చేయాలి'

"మీ ఐడెంటిటీ దుర్వినియోగం అయినప్పుడు/ఆర్థికంగా నష్టపోయినప్పుడు వెంటనే జరిగిన మోసం గురించి సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా ఁఎవతీఁతీఅఎవ.స్త్రశీఙ.ఱఅలో ఫిర్యాదు చేయాలి. మీరు రుణం తీసుకోలేదని క్రెడిట్ బ్యూరోకు తెలియజేయడానికి ఫిర్యాదు కాపీని మీ వద్ద ఉంచుకోవాలి. అదనంగా సిబిల్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి వివాదం (డిస్ప్యూట్) విభాగానికి వెళ్లి నిర్దిష్ట రుణ నమోదును సవాల్ చేయండి. దర్యాప్తు తర్వాత సిబిల్ మీ నివేదిక నుంచి రికార్డును తొలగిస్తుంది. దీంతో మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపడుతుంది" అని విపిన్ కుమార్ స్పష్టం చేశారు.

జాగ్రత్తలు ఏంటంటే?

ఐడెంటిటీ చోరీ, సైబర్ మోసాలను అరికట్టేందుకు మీరు మీ పాత ఫోన్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవాలని డీఎస్పీ విపిన్ కుమార్ తెలిపారు. కొత్త సిమ్‌ను తీసుకుంటే మీ బ్యాంక్, ఆధార్, పాన్, ఆదాయపు పన్ను పోర్టల్‌లతో కొత్త నంబర్ అప్డేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు చాలా కంపెనీలు క్రెడిట్ పర్యవేక్షణను అందిస్తున్నాయని వివరించారు. మీ పేరిట కొత్త లోన్ జారీ అయిన వెంటనే ఫోన్‌కు నోటిఫికేషన్ వస్తుందన్నారు. ఆధార్, పాన్ కార్డులను ఎవరికీ ఇవ్వొద్దని సూచించారు.

# దురంధర్2

## కలెక్షన్ల దూకుడు

తన నటజీవితాన్ని గుర్తు చేసుకున్న గౌరవ




ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డుల సునామీ సృష్టిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం చారిత్రక వసూళ్లను సాధించి, హిందీ సినీ చరిత్రలో సరికొత్త మైలురాళ్లను నెలకొల్పింది.నాలుగు రోజుల్లోనే 'ధురంధర్ 2' ప్రపంచవ్యాప్తంగా రూ.750 కోట్ల కలెక్షన్లతో దూసుకుపోతోంది. బుధవారం జరిగిన పెయిడ్ ప్రివ్యూల ద్వారానే రూ.43 కోట్లు సాధించిన ఈ సినిమా, ఆదివారం ఒక్కరోజే దేశీయంగా అత్యధికంగా రూ.115 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించింది. హిందీ చిత్రసీమలో షారుఖ్ ఖాన్ 'పఠాన్' నెలకొల్పిన రూ. 287 కోట్ల ఓపెనింగ్ వీకెండ్ రికార్డును 'ధురంధర్ 2' సునాయాసంగా అధిగమించింది. ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా రూ.180 కోట్లు వసూళ్లతో ఈ చిత్రం ప్రభంజనం సృష్టిస్తోంది. ఇకపోతే 'ధురంధర్ 2' సంచలనం సృష్టిస్తోన్న వేళ.. ఇందులో కీలకపాత్రలో నటించిన సీనియర్ నటుడు గౌరవ్ తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రంలో మహమ్మద్ ఆలం పాత్రతో మెప్పించిన ఆయన తాజాగా ఓ లేఖను పంచుకున్నారు. 1998లో తాను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో తన తల్లిదండ్రులకు రాసిన లేఖను షేర్ చేశారు. దిల్లీ నుంచి ముంబయి వచ్చిన రోజుల్లో తన ఆర్థిక ఇబ్బందులను అందులో ప్రస్తావించారు.

'ఇది 1998లో మా అమ్మనాన్నలకు రాసిన లేఖ. నేను ముంబయికి వచ్చి అప్పటికి నెల రోజులు కూడా కాలేదు. అప్పట్లో ఈమెయిల్‌లు లేవు, కేవలం ఉత్తరాలే. ఆ తర్వాత టీవీ, సినిమాలు, యాడ్స్, రేడియో, రీల్స్.. ఇలా ఎన్నో ఒడుదొడుకులతో నా ప్రయాణం సాగింది.

అప్పట్లో నా భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియదు కానీ, నేనెప్పుడూ ఆశను కోల్పోలేదు.




# బైకర్ ట్రైలర్‌కు ప్రభాస్ ప్రంశసలు

టాలీవుడ్ ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం బైకర్ ఇప్పటికే సినీ వర్గాల్లో సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. ఇండియాలోనే తొలి మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా తన కాన్సెప్ట్‌తో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలుస్తోంది.ఈ ట్రైలర్‌పై పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్పందించడం మరింత ఆసక్తిని రేకెత్తించింది. తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రభాస్ 'బైకర్ ట్రైలర్ వైబ్ అదిరిపోయింది' అంటూ ప్రశంసలు కురిపించాడు. ట్రైలర్ చాలా ఎంగేజింగ్‌గా ఉందని, సినిమా టీమ్‌కు తన శు భాకాంక్షలు తెలియజేశాడు. ముఖ్యంగా శర్వానంద్‌తో పాటు నిర్మాణ సంస్థకు కూడా విజయాన్ని కోరుకున్నాడు. ఈ ట్రైలర్‌లో హై-ఆక్టేన్ రేసింగ్ సీన్స్, ఎమోషనల్ ఎలిమెంట్స్, ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్ అన్నీ బ్యాలెన్స్‌డ్ చూపించడం విశేషం. శర్వానంద్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ, రేసర్ పాత్రలో తన ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరోవైపు సీనియర్ నటుడు రాజశేఖర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా మాళవిక నాయర్ నటిస్తుండగా, భారీ తారాగణం ఈ ప్రాజెక్ట్‌లో భాగమైంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ చిత్రాన్ని స్టైలిష్ రేసింగ్ డ్రామాగా రూపొందిస్తున్నారు.



# నాపేరుతో ఎలాంటి వ్యాపారాలు లేవు

ఎవరైనా మోసం చేయాలని చూసే ఫిర్యాదు చేయండి

గాయని మంగ్లీ ప్రకటన విడుదల

ప్రఖ్యాత ఫోక్ సింగర్ మంగ్లీ పేరుతో మైక్రో ఫైనాన్స్ వ్యాపారం జరుగుతోందని వస్తున్న వార్తలపై ఆమె ఘాటుగా స్పందించారు. తనకు అలాంటి వ్యాపారాలతో సంబంధం లేదని స్పష్టం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కొందరు వ్యక్తులు మంగ్లీ పేరును ఉపయోగిస్తూ మైక్రో ఫైనాన్స్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారనే వార్తలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ, 'నా పేరుతో డబ్బులు సేకరిస్తున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. నాకు ఆ వ్యక్తులతో గానీ, వార్గి ÷నాన్స్ వ్యాపారాలతో గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మంగ్లీ తన ప్రకటనలో , తనను మరియు తన కుటుంబ సభ్యులను చాలా మంది ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం సంప్రదిస్తుంటారని చెప్పారు. అయితే, ఆ ఈవెంట్స్‌కు సంబంధించిన ఆహ్వానాల వరకే తమకి పరిచయం ఉంటుందని, ఎలాంటి బాధ్యత వహించబోమని స్పష్టం చేశారు.

# రౌడీ జనార్దన్ మూవీ కోసం విజయ్ కసరత్తు

టాలీవుడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి రాహుల్ సంకీర్త్యన్‌తో చేస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా. విజయ్ మరోవైపు దిల్ రాజు నిర్మాణంలో రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ రూరల్ మాస్ డ్రామాకు కమిటవగా..

ఈ చిత్రానికి రౌడీ జనార్ధన అనే టైటిల్ కూడా ఖరారు చేశారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో గ్రాండ్ స్కేల్‌లో ఉండబోయే యాక్షన్ సీక్వెన్స్‌ను విజయ్ టీం డిజైన్ చేస్తుందట. ముంబై స్లమ్స్ ఏరియాలో రాబోయే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్ సినిమాకే హైలెట్‌గా నిలువబోతుందట. ఇంటెన్స్, రియలిస్టిక్ యాక్షన్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ఈ ఎపిసోడ్ ఉండనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విజయ్ దేవరకొండ ట్రాన్స్‌ఫార్మేషన్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తుంది. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో రియల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో విజయ్ పాత్ర పేరు జనార్ధన్ కాగా, ఆయన నాన్న పేరు కూడా జనార్ధనేనని ఇన్‌సైడ్ టాక్. విజయ్ దేవరకొండకు 'రౌడీ' అనే ట్యాగ్ ఎప్పటి నుంచో ఉంది. ఇప్పుడు రౌడీ టైటిల్‌తో సినిమా వస్తుండడంతో ఫ్యాన్స్ అంతా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఈ సినిమాతో విజయ్ తన విశ్వరూపం చూపించనున్నాడని కామెంట్ చేస్తున్నారు.




# మేన రిలీజ్ కానున్న గాయపడ్డ సింహం




టాలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం 'గాయపడ్డ సింహం మూవీ కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి టీజర్, ట్రైలర్ కలయికతో 'ట్రైజర్'ను తాజాగా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. టైజర్ సైటైరికల్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ ఎలిమెంట్స్ తో కలయికతో ఫన్‌గా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసు కునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుందని టైజర్‌తో హింట్ ఇచ్చాడు. ఆ యువకుడు వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ హింట్ ఇచ్చేస్తుంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి.

ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది.

PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176